KR TV
# మన క్రాంతి
ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :143 | బుధవారం 23 ఏప్రిల్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల..

# బాలికలదే పైచేయి




ఇంటర్ బోర్డు కార్యాలయంలో విడుదల

రిలీజ్ చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మార్చి 5 నుంచి 25 వరకు జరిగిన పరీక్షలు

# అధికారులు భూ భారతి చట్టాన్ని

## దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం..

భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న మంత్రి పొంగులేటి.. అందరి ఆమోదయోగ్యంతోనే భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం.. అధికారులు భూ భారతి చట్టాన్ని దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు: మంత్రి పొంగులేటి




# సివిల్స్‌లో మెరిసిన తెలుగు తేజాలు




యూపీఎస్సీ-2024 సివిల్ సర్వీసెస్ పరీక్షా ఫలితాలను యూపీఎస్సీ ఇవాళ మంగళవారం విడుదల చేసింది. ఉత్తరాఖండ్ లోని వారణాసికి చెందిన శక్తి దూబే మొదటి ర్యాంకు సాధించారు. హర్యానాకు చెందిన హర్షితా గోయల్ కు రెండో ర్యాంకు వచ్చింది. సివిల్స్ ఫలితాల్లో తెలుగు విద్యార్థులు సత్తా చాటారు

# టూరిస్టులపై కాల్పులు..

## -27 మంది మృతి..

## -కశ్మీర్‌లో ఉగ్రవాదుల ఘాతుకం



కశ్మీర్ లోయలో మరోసారి ఉగ్రవాదులు తుపాకులతో తెగబడ్డారు. పహెల్‌గామ్‌లో టూరిస్టులపై కాల్పులు జరిపారు. 27 మంది పర్యాటకులు మరణించారు. మరో 20 మంది టూరిస్టులకు బుల్లెట్ గాయాలయ్యాయి. వారి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. దాడి సమాచారం అందగానే జమ్ము కశ్మీర్ పోలీసులు, భద్రతా బలగాలు ఘటన స్థలానికి చేరుకున్నాయి. ఉగ్రవాదుల కోసం కూంబింగ్ నిర్వహిస్తున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వెంటనే కశ్మీర్ బయలుదేరారు.

### టూరిజం స్పాట్‌లో ఫైరింగ్

హిల్ స్టేషన్ అయిన పహెల్‌గామ్‌లో ట్రెక్కింగ్‌కు వెళ్లిన పర్యాటకులపై కాల్పులు జరిగాయి. ఆ ప్రాంతానికి కాలినడకన గానీ, గుర్రాలపై మాత్రమే చేరుకునే ఛాన్స్ ఉంది. అలాంటి పర్యాటక కేంద్రంలో టెర్రరిస్టులు పక్కా ప్లాన్ చేసి టూరిస్టులపై కాల్పులు జరిపారని తెలుస్తోంది. ఫైరింగ్ శబ్దం విని.. సమీపంలోని భద్రతా దళాలు వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లాయి. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. దాడిలో మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. పర్యాటకులపై ఏడుగురు ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. దాడి చేసింది తామేనని లష్కరే తొయిబా అనుబంధ సంస్థ ద రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించింది.

# రేవంత్ రెడ్డి సీఎం పదవికి

# రాజీనామా చేయాలి

**రాష్ట్ర ముఖ్యమంత్రిగా, హోం మినిస్టర్‌గా, కొడంగల్ ఎమ్మెల్యేగా లగచర్లలో పోలీసులు చేసిన దౌర్జన్యానికి బాధ్యత తీసుకొని.. సిగ్గు ఉంటే ముక్కు నేలకి రాసి రేవంత్ రెడ్డి రాజీనామా రాయాలి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. లగచర్ల ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్సీ సంచలన విషయాలు బయటపెట్టారు. లగచర్ల రైతులను కొట్టి, శారీరకంగా హింసించారని జాతీయ మానవ హక్కుల కమిషన్ దర్యాప్తు బృందం నిర్ధారించిన సంగతి తెలిసిందే.**



ఇవాళ నందినగర్‌లో కేటీఆర్ నివాసంలో ఆయనను లగచర్ల బాధితులు కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. లగచర్లలో ఎక్స్‌ట్రాలు చేసి ప్రజలను చిత్ర హింసలు పెట్టి, ఆడపిల్లల మీద అఘాయిత్యాలకు పాల్పడ్డ పోలీస్ అధికారులను డిస్మిస్ చేయాలని నేను రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను అని తెలిపారు. భూసేకరణ కూడా చట్ట విరుద్ధంగా జరిగిందని ఎన్‌హెచ్‌ఆర్సీ చెప్పింది. దొంగచాటుగా భూసేకరణ చేయడం ఆపకపోతే కంటెంప్ట్ ఆఫ్ కోర్ట్ అవుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

లగచర్ల రైతులను పోలీసులు చిత్రహింసలు పెట్టి, దారుణంగా కొట్టారని ఎన్‌హెచ్‌ఆర్సీ రిపోర్ట్‌లో చెప్పారు. సొంత నియోజకవర్గ రైతులను దారుణంగా కొట్టించిన రేవంత్ రెడ్డికి సిగ్గు, ఇజ్జత్ ఉంటే ఈపాటికి రాజీనామా చేయాలి. కానీ రేవంత్ రెడ్డికి ఇజ్జత్ లేదు. పోలీసులు తమపై లైంగిక దాడి చేశారని లగచర్ల మహిళలు ఎన్‌హెచ్‌ఆర్సీ బృందానికి తెలిపారు. రాత్రిపూట గ్రామంపై పోలీసులు దాడి చేసి మహిళల తొడలపై దారుణంగా కొట్టి, కొట్టినట్టు జడ్జి ముందు చెప్తే ఇంకా దారుణంగా కొడతామని బెదిరించారని గిరిజన మహిళలు ఎన్‌హెచ్‌ఆర్సీ వాళ్లకు చెప్పారని కేటీఆర్ తెలిపారు.

# మళ్లీ అధికారం మాదే..




● మాది రైతు ప్రభుత్వం.. నిజామాబాద్‌లో రైతు మహోత్సవం నిర్వహిస్తున్నాం.. ● బీఆర్ఎస్ రైతు వ్యతిరేక పార్టీ.. రైతుల గురించే మాట్లాడే అర్హత లేదని వెల్లడి.. ● మళ్లీ అధికారం మాదే.. రాబోయే ఎన్నికల్లో 90 నుంచి 100 సీట్లు గెలుస్తాం: మహేష్ గౌడ్

## గులాబీ జెండానే తెలంగాణ ప్రజలకు రక్షణ కవచం : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి




-బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

కాంగ్రెస్ పార్టీ 16 నెలల పాలనలోనే ప్రజల్లో నమ్మకాన్ని కోల్పోయింది

-ఆరు గ్యారంటీల్లో ఒక్కదాన్ని సక్రమంగా అమలుచేయలేకపోయింది

-గ్యారెంటీల పేరిట ప్రజలను మోసం చేయడం దారుణం - ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

## స్వార్థంతో మొత్తం స్వరూపాన్నే మార్చేయడం సరికాదు

### -ఎమ్మెల్సీ విజయశాంతి




ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ప్రముఖ సినీ నటి, కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి ఆసక్తికర పోస్టు పెట్టారు. “అనంతమైన ఈ విశ్వంలో మనిషికి ఆవాసయోగ్యమైన ఏకైక గ్రహం భూమి మాత్రమే. ఇక్కడ ప్రకృతి ప్రసాదించిన వనరుల్ని సరిగా వినియోగించుకుంటేనే.. మనిషి మనుగడ సాఫీగా సాగుతుంది.

## హైదరాబాద్ అభివృద్ధికి

### కేంద్రం తోడ్పాటుతో నూతన దిశగా అడుగులు


### ఎంపీ ఈటల కామెంట్స్




జీనోమ్, సైన్స్ అండ్ టెక్నాలజీకి హైదరాబాద్ కేంద్రం కావడం గర్వకారణంగా ఉందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఇవాళ హైదరాబాద్ లో ఐఐసీటీలో స్టార్ట్ అప్ కాంక్లేవ్ లో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ తో కలిసి పాల్గొన్న ఈటల రాజేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం రంగ సంస్థలకు ఇవాళ హైదరాబాద్ నిలయాంగా మారిందని అనేక రంగాల్లో దూసుకుపోతున్న ఈ నగరం కేంద్ర ప్రభుత్వ సహకారంతో భవిష్యత్ లో మరింత గొప్పగా తన స్థానం నిలబెట్టుకోబోతున్నదని ఆశిస్తున్నామన్నారు

## నేటిమాట

**మన ఉద్దేశాల్లో నిజాయితీ, మాటల్లో ధైర్యం, చేతల్లో నిబద్ధత అవసరం.**




-సరోజినీ నాయుడు

## వక్ఫ్ ఆస్తుల రక్షణకే చట్టం : ఎంపీ అర్వింద్




వక్ఫ్ బోర్డు ఆస్తులను ఇన్నాళ్లు ఓవైసీ బ్రదర్స్ దొంగచాటుగా అనుభవించారు.. కొందరు కాంగ్రెస్ లీడర్లు కేంద్రం రూపొందించిన కొత్త చట్టాన్ని వ్యతిరేకిస్తున్నారు...’ అని ఎంపీ అర్వింద్ అన్నారు. సోమవారం నగరంలోని బీజేపీ ఆఫీస్ లో ఎంపీ మీడియాతో మాట్లాడారు. వక్ఫ్ఆస్తుల రక్షణ కోసమే కేంద్ర ప్రభుత్వం చట్టం తెచ్చిందన్నారు. హైదరాబాద్ చుట్టూ వక్ఫ్ భూములుగా చెబుతున్నవాటిలో చాలా భాగం ఇతరుల నుంచి లాక్కున్నవే ఉన్నాయన్నారు.

## అంత జరిగినా కూటమి ప్రభుత్వానికి సిగ్గు రావట్లే!.. మాజీమంత్రి అంబటి ఫైర్




రాష్ట్రంలో చంద్రబాబు దుర్మార్గపు పాలన కొనసాగుతోందని, కూటమి ప్రభుత్వం ఎస్టిమేషన్ల పేరుతో దోపిడి కార్యక్రమం సాగిస్తోందని మాజీమంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మంత్రి నారా లోకేష్ పుట్టించిన ఉర్సా కంపెనీ కి కూటమి ప్రభుత్వం దోపిడి కార్యక్రమం కింద విశాఖలో రూ. 3 వేల కోట్ల ఆస్తి 99 పైసలకు ఇచ్చేశారని ఆరోపించారు.

## పారదర్శకంగానే అరెస్టులు




అన్ని సాక్ష్యాలు సేకరించన తర్వాతనే, పాదర్శకంగా అరెస్టులు జరుగుతున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఈ రోజు ఆమె విలేకరులతో మాట్లాడుతూ మీరు చెప్పిన తప్పుడు పనులు చేయడం వల్ల ఐపీఎస్‌లు నష్టపోతున్నారని అన్నారు. నాలుగు గదుల మధ్యలో చెప్పడం కాదు.. జగన్ బయటకు వచ్చి చెప్పాలని అన్నారు. తమ నాయకులు ఎంతమందిపై కేసులు పెట్టారో అందరికీ తెలుసునని అన్నారు.

## గులాబీ జెండానే తెలంగాణ ప్రజలకు రక్షణ కవచం : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం నియోజకవర్గంలో రాజకీయ వేడి రేగుతోంది. మండలంలోని పెద్దమ్మ తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సభావత్ సుమన్ నాయక్, కాంగ్రెస్ నేత సభావత్ లచ్చా నాయక్‌తో పాటు పలువురు అనుచరులు మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గులాబీ జెండాలు అందించి పార్టీలోకి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రగతి బీఆర్ఎస్ పాలనలోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ 16 నెలల పాలనలోనే ప్రజల్లో నమ్మకాన్ని కోల్పోయిందని, ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, హామీలను అమలు చేయలేకపోయిందని మండిపడ్డారు. కేసీఆర్ పాలనపై ప్రజల్లో ఇప్పటికీ విశ్వాసం ఉందని ఆమె పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన ఆరు గ్యారంటీల్లో ఒక్కదాన్ని సక్రమంగా అమలు చేయలేకపోయిందని విమర్శించారు. గ్యారెంటీల పేరిట ప్రజలను మోసం చేయడం దారుణమని, త్వరలోనే కాంగ్రెస్ భవిష్యత్తు సంకటంలో పడుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ పార్టీలోకి తిరిగి చేరిన లచ్చా నాయక్ మాట్లాడుతూ, తమను మోసం చేసిన కాంగ్రెస్ నుంచి బయటపడటం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పెద్దమ్మ తండా మాజీ ఉప సర్పంచ్ రేఖ్యా నాయక్, లక్ష్మణ్ నాయక్, విజయ నాయక్ తదితరులు కూడా బీఆర్ఎస్‌లో చేరారు.

కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ సురుసాని సురేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్, ఎలుక మేఘనాథ్ రెడ్డి, సామ మహేందర్ రెడ్డి, ఆనేగౌని దామోదర్ గౌడ్, రాజు నాయక్, పిట్టల పాండు ముదిరాజ్, తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్ రెడ్డి, తేజ నాయక్, జైపాల్, వెంకటేష్, దేవుల నాయక్, మోతిలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఈ చేరికలతో మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీకి గట్టిపాటే తగిలిందని స్థానికంగా విశ్లేషణ జరగుతోంది.

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల.. బాలికలదే పైచేయి

తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యామండలి ఈ రోజు ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షల ఫలితాలను విడుదల చేసింది. హైదరాబాద్‌లోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ రెడ్డి ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. మార్చి 5 నుంచి 25వ తేదీ వరకు ఈ పరీక్షలు నిర్వహించబడ్డాయి.

ఈసారి ఫలితాల్లో బాలికలు మళ్లీ పైచేయి సాధించడం గమనార్హం. ఫస్టియర్‌లో మొత్తం 4,88,430 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో 66.89 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 73.83 శాతం ఉత్తీర్ణతతో ఆకట్టుకోగా, బాలుర ఉత్తీర్ణత శాతం 57.83గా నమోదైంది.

ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 5,08,582 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం ఉత్తీర్ణత శాతం 71.37 కాగా, బాలికలు 74.21 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలుర శాతం 57.31గా ఉంది.

వొకేషనల్ కోర్సుల పరంగా ఫస్టియర్‌లో 49,128 మంది పరీక్షలు రాయగా, 28,339 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత శాతం 57.68గా ఉంది. ఇందులో బాలికలు 74.09 శాతం, బాలురు 40.88 శాతం ఉత్తీర్ణత సాధించారు.

ఇంటర్ ఫలితాలు తెలుసుకోవాలనుకునే విద్యార్థులు %ఫ్ట్రిజూం:ׅ//స్రఎఆవ.ఎస్త్రస్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్‌ను సందర్శించాలి. తమ హాల్ టికెట్ నంబర్‌ను నమోదు చేసి ఫలితాలను తెలుసుకోవచ్చు.

ఇక ఫలితాల్లో అనర్హత పొందిన విద్యార్థుల కోసం అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను మే 22వ తేదీ నుంచి నిర్వహించనున్నట్టు ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు. పూర్తి షెడ్యూల్‌ను త్వరలోనే విడుదల చేయనున్నారు.

## పారదర్శకంగానే అరెస్టులు

అన్ని సాక్ష్యాలు సేకరించన తర్వాతనే, పాదర్శకంగా అరెస్టులు జరుగుతున్నట్లు హెూమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఈ రోజు ఆమె విలేకరులతో మాట్లాడుతూ మీరు చెప్పిన తప్పుడు పనులు చేయడం వల్ల ఐపీఎస్?లు నష్టపోతున్నారని అన్నారు. నాలుగు గదుల మధ్యలో చెప్పడం కాదు.. జగన్ బయటకు వచ్చి చెప్పాలని అన్నారు. తమ నాయకులు ఎంతమందిపై కేసులు పెట్టారో అందరికీ తెలుసునని అన్నారు. మా పార్టీ కార్యాలయంపై దాడి చేస్తే దానిని జగన్? ఖండించలేదన్నారు. తాము పారదర్శకంగా చర్యలు చేపడుతున్నట్లు హెూమంత్రి అనిత తెలిపారు. వృద్ధులు అని చూడకుండా మహిళలు అని చూడకుండా గతంలో అరెస్టులు చేశారని అన్నారు. జగన్?చేత శభాష్? అని అనిపించుకోవడానికి కొందరు పోలీసులు పనిచేశారని అన్నారు. దళిత డ్రైవర్?హత్య కేసులో లోతుగా విచారణ జరిపేందుకు కోర్టు అనుమతి కోసం వెళుతున్నట్లు పేర్కొన్నారు. జత్వాని కేసులో కక్షసాధింపు ఏమీ లేదన్నారు. ఇందులో ఐపీఎస్ అధికారులు ఇన్?వాల్వ్ అయినట్లు తేలిందన్నారు. మద్యం కుంభకోణం లో సిట్ విచారణ జరుగుతుందన్నారు. రాజకీయ హింస వైసీపీ హయాంలో పరాకాష్టకు వెళ్లిందన్నారు. ఎక్కడైనా శవం ఉంటే జగన్?రోడ్డు ఎక్కుతున్నాడని అన్నారు. అంతేకాని ప్రజల సమస్యలకోసం పోరాడడం లేదన్నారు.

## జమ్ము కాశ్మీర్ ఉగ్రదాడి.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు

జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడి పై ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా.. సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉగ్రదాడి పట్ల కేంద్ర ప్రభుత్వం తీసుకోబోయే చర్యలకు మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్.. "మినీ స్విట్జర్లాండ్" అని పిలువబడే జమ్మూ కాశ్మీర్ అనంత్‌నాగ్ ప్రాంతంలో పహల్గామ్, బైసరన్ లో ఈ రోజు జరిగిన విషాదకరమైన ఉగ్రవాద దాడి వార్త తనను కలిచివేసిందని అన్నారు.



ఈ భయానక దాడిలో 27 మంది అమాయక పర్యాటకులు మరణించంగా.. మరో 20 మంది గాయపడ్డారని తెలిపారు. మృతుల కుటుంబాలకు హృదయపూర్వక సానుభూతిని తెలియజేశారు. అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు నిరంతర ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ.. ఇలాంటి ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

అంతేగాక పర్యాటకులు, స్థానిక పౌరుల జీవితాలను రక్షించడానికి జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం , కేంద్ర బలగాల పూర్తి సమన్వయంతో ఇలాంటి వాటిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ను కోరారు. ఇక జాతీయ భద్రత కోసం ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయాత్మక చర్యకైనా మన దేశం, పౌరులందరూ పూర్తి మద్దతుగా నిలవాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

## అధికారులు భూ భారతి చట్టాన్ని దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం..

యాదాద్రి జిల్లాలోని వలిగొండ మండల కేంద్రంలో భూ భారతి అవగాహన సదస్సులో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధరణి పోర్టల్ ప్రజలకు భారంగా మారింది అందుకే భూ భారతి తీసుకొచ్చాం అని పేర్కొన్నారు. ఇక, నలుగురు వ్యక్తులు చేసిన చట్టమే ధరణి.. ధరణి పోర్టల్ అమలు చేసే సమయంలో వంద రోజులు రిజిస్ట్రేషన్లు జరగలేదని ఆరోపించారు. భూ భారతి చట్టం అందరి ఆమోదయోగ్యంతో చేశామని తేల్చి చెప్పారు. మే 1వ తేదీ నుంచి 28 జిల్లాలోని ఒక్కో మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా సెలెక్ట్ చేసుకుని అమలు చేస్తాం అని మంత్రి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

## సివిల్స్‌లో మెరిసిన తెలుగు తేజాలు

యూపీఎస్సీ-2024 సివిల్ సర్వీసెస్ పరీక్షా ఫలితాలను యూపీఎస్సీ ఇవాళ మంగళవారం విడుదల చేసింది. ఉత్తరాఖండ్ లోని వారణాసికి చెందిన శక్తి దూబే మొదటి ర్యాంకు సాధించారు. హర్యానాకు చెందిన హర్షితా గోయల్ కు రెండో ర్యాంకు వచ్చింది. సివిల్స్ ఫలితాల్లో తెలుగు విద్యార్థులు సత్తా చాటారు

సివిల్స్ లో మెరిసిన తెలుగు విద్యార్థుల్లో సాయి శివాని 11వ ర్యాంకు సాధించారు. బన్నా వెంకటేశ్ కు 15వ ర్యాంకు, అభిషేక్ శర్మ 38, రావుల జయసింహారెడ్డి 46, శ్రవణ్ కుమార్ రెడ్డి 62, సాయి చైతన్య జాదవ్ 68, ఎన్ చేతనరెడ్డి 110, చెన్నంరెడ్డి శివగణే ష్ రెడ్డి 119, చల్లా పవన్ కల్యాణ్ 146, ఎన్. శ్రీకాంత్ రెడ్డి 151, నెల్లూరు సాయితేజ 154, కొలిపాక శ్రీకృష్ణసాయి 190వ ర్యాంకులతో సత్తాచాటారు. సివిల్స్ లో అభ్యర్థులు సాధించిన మార్కుల జాబితాను 15 రోజుల్లోగా వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచనున్నట్లు యూపీఎస్సీ విడుదల చేసిన నోటిఫికేషన్ లో పేర్కొంది.

కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో మొత్తం 1056 ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ తదితర పోస్టుల భర్తీకి గత ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వ హించారు. అందులో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 20 నుంచి 29వ వరకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. మెయిన్స్ లో సత్తాచా టిన వారికి జనవరి 7 నుంచి ఏప్రిల్ 17 వరకు దశల వారీగా పర్సనల్ ఇంటర్వ్యూలు చేశారు. ఇవాళ తుది ఫలితాలను ప్రకటించారు. మొత్తం 1,009 మందిని యూపీఎస్సీ ఎంపిక చేయగా జనరల్ కేటగిరీలో 335 మంది, ఈడబ్ల్యూఎస్ నుంచి 109 మంది, ఓబీసీ నుంచి 318 మంది, ఎస్సీ కేటగిరీలో 160 మంది, ఎస్టీ కేటగిరీ నుంచి 87 మంది చొప్పున ఉన్నారు.

## అంత జరిగినా కూటమి ప్రభుత్వానికి సిగ్గు రావట్లే!.. మాజీమంత్రి అంబటి ఫైర్

రాష్ట్రంలో చంద్రబాబు దుర్మార్గపు పాలన కొనసాగుతోందని, కూటమి ప్రభుత్వం ఎస్టిమేషన్ల పేరుతో దోపిడి కార్యక్రమం సాగిస్తోందని మాజీమంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మంత్రి నారా లోకేష్ పుట్టించిన ఉర్సా కంపెనీ కి కూటమి ప్రభుత్వం దోపిడి కార్యక్రమం కింద విశాఖలో రూ. 3 వేల కోట్ల ఆస్తి 99 పైసలకు ఇచ్చేశారని ఆరోపించారు.

ఇలాంటివి చర్చలోకి రాకూడదు కానీ వైసీపీ నేతలు పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్, కసిరెడ్డి అరెస్ట్ లాంటివి మాత్రం చర్చలోకి రావాలని డైవర్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రం పేరుతో అప్పులు తీసుకొచ్చి, ఎస్టిమేషన్లు పెంచి విపరీతమైన దోపిడి కార్యక్రమం చేపడుతున్నారని, పెద్ద ఎత్తున లంచాలు, దోపిడీలతో రాష్ట్రం సతమతమైపోతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న లిక్కర్ దందాలు, ఇసుక దందాల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేలు దోచుకుంటున్నారని వాళ్ల పత్రికలే రాస్తున్న పరిస్థితి నెలకొన్నదని అన్నారు.

వైయస్ఆర్ సీపీ హయాంలో లేని లిక్కర్ స్కామ్‌ను సృష్టించారని, ఒక్క కొత్త డిస్టిలరీకి పర్మిషన్ ఇవ్వకపోతే, బెల్ట్ షాపులు, పర్మిట్‌రూమ్‌లు ఎత్తేస్తే కమీషన్లు, స్కామ్ జరుగుతాయా? అని ప్రశ్నించారు. ఇక నటి జత్వానీ విషయానికి వస్తే.. ముంబైలో ఆమె చరిత్ర అంతా తెలుసని, ఆమె బ్లాక్ మెయిలర్ అని అందరికీ తెలుసని అన్నారు. ఆమెతో లేనిపోని ఆరోపణలతో కేసు పెట్టించి ముగ్గురు ఐపీఎస్ ఆఫీసర్ల మీద కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చంద్రబాబు దుర్మార్గపు పాలనతో పాటు ఎవరిని పడితే వారిని అరెస్ట్ చేస్తున్నారని, ప్రభుత్వాలు ఎప్పటికీ ఇలాగే ఉండవు అని గుర్తుంచుకోవాలని ఫైర్ అయ్యారు. ఈ అక్రమ కేసులపై కూటమి ప్రభుత్వానికి కోర్టులు వాతలు పెడుతున్నా సిగ్గు రావడం లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## ఎస్ఎల్బీసీలో డేంజర్ జోన్‌లో మృతదేహాలు.. వెలికితీతకు బ్రేక్



శ్రీశైలం ఎడమగట్టు సొరంగంలో జరిగిన ప్రమాదంలో మిగిలిన ఆరుగురి మృతదేహాల వెలికితీతకు బ్రేక్ పడింది. ఇప్పటివరకు 281 మీటర్లలో పేరుకుపోయిన మట్టి, బురద, శకలాలు, బండ రాళ్లు తదితర వాటిని తొలగించారు. లోకో ట్రైన్, కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటికి తరలించారు. మిగిలిన 43 మీటర్లలో తవ్వకాలు చేపట్టాల్సి ఉండగా అక్కడ ప్రమాదకర పరిస్థితి నెలకొడంతో మృతదేహాల అన్వేషణ నిలిచిపోయింది. కేవలం టన్నెల్లో వాటర్గ ప్రక్రియ, మట్టి, స్టిల్ కటింగ్ లను బయటికి పంపుతున్నారు.

డేంజర్ జోన్‌లో ఉన్న మృతదేహాలను బయటకి తీయాలంటే ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఆదారపడి ఉంది. ప్రభుత్వం నిర్ణయం కోసం బాధిత కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి. ఎస్ఎల్బీసీ సొరంగంలో ప్రమాదం జరిగి మంగళవారం నాటికి 60 రోజులు అయింది. ఆరుగురి మృతదేహాలు డేంజర్ జోన్ లోనే ఉంటాయని భావిస్తున్నారు.

డేంజర్ జోన్ లో తవ్వకాలు జరుపడానికి అవకాశం లేనందున అక్కడివరకు తవ్వకాలు జరిపి మృతదేహాల కోసం అన్వేషణ చేసిన ఫలితం లేకుండా పోయింది. దీంతో మిగిలిన డేంజర్ జోన్ 43 మీటర్ల పరిధిలో మృతదేహాలుఉంటాయని భావిస్తున్నారు. డేంజర్ జోన్ లోకి వెళ్లితే సహాయక సిబ్బంది ప్రాణాలకే ముప్పు కావడంతో అక్కడి వరకే అన్వేషణ చేశారు. డేంజర్ జోన్‌లోకి వెళ్లలేని ప్రమాదకరపరిస్థితి ఏర్పడడంతో మృతదేహల వెలికితీత ఎలా? అనేది ఈ నెల 24న హైదరాబాద్‌లో జరిగే టెక్నికల్ కమిటీ, నిపుణుల కమిటి తేల్చనున్నది. అంతవరకు టన్నెల్‌లో మిగిలిన మట్టి, బురద, స్టీల్, రాళ్లు తొలగింపు పనులు కొనసాగించనున్నారు. డివాటరింగ్ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. స్టీల్ కత్తిరింపు, బండరాళ్లనులోకోట్రైన్ ద్వారా బయటకు తరలిస్తున్నారు. అయితే మృతదేహాల కోసం అన్వేషణ డేంజర్ జోన్ మినహా మిగిలిన ప్రదేశాల్లో ముగిసింది. టెక్నికల్ కమిటీ తదుపరి చర్యలపై సమీక్షించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నది. ప్రభుత్వ నిర్ణయం బట్టి డేంజర్ జోన్‌లో తవ్వకాలు చేపట్టనున్నారు.

మృతుల కుటుంబాలకు నిరాశ?

పేదరికంతో ఉన్న కుటుంబాలకు ఆసరాగా ఉపాధి కోసం రాష్ట్ర సరిహద్దులు దాటి వచ్చిన టన్నెల్ ప్రమాదంలో మృతిచెందిన కార్మికులు, ఇంజినీర్లు, మీషన్ ఆపరేటర్ల కుటుంబాలు కడసారి చూపుకోసం ఎదురుచూస్తున్నారు. ఎనిమిది మందిలో ఇద్దరి మృతదేహాలు లభ్యంకాగా మిగిలిన ఆరుగురి మృతదేహాల కోసం కుటుంబాలు నిరంతరం ఎదురుచూసినా ఉపయోగం లేకుండా పోయింది.

మొదట్లో ప్రభుత్వం, మంత్రులు హెలికాప్టర్లో వచ్చి హడావుడి చేసి కొన్ని రోజుల తర్వాత అధికారులకు అప్పగించేశారు. డేంజర్ జోన్ ప్రమాదకర పరిస్థితి లేకపోతే ఖచ్చితంగా శ్రమించి మృతదేహాలు బయటకు తెచ్చేవారమని రెస్క్యూ సిబ్బంది తెలిపారు. డేంజర్ జోన్‌లోకి వెళ్లడం అతికష్టంగా మారడంతో వెళ్లలేకపోతున్నామని, ఒకవేళ ప్రయత్నాలు చేసినా పై నుంచి కూలిపడే ప్రమాదం ఉందని తెలిపారు.

## మళ్లీ అధికారం మాదే..

నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. మాది రైతు ప్రభుత్వం.. అందుకే నిజామాబాద్ లో రైతు మహెూత్సవం నిర్వహిస్తున్నామన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించటమే రైతు మహెూత్సవం యొక్క ప్రధాన లక్ష్యం అని తేల్చి చెప్పారు. ఇక, నిజాం సాగర్, శ్రీరాం సాగర్ ప్రాజెక్టుల పూడికను తీయటానికి త్వరలో టెండర్లు పిలుస్తామని ఆయన వెల్లడించారు. అయితే, బీఆర్ఎస్ రైతుల వ్యతిరేక పార్టీ.. బీఆర్ఎస్ రైతులను నట్టేటా ముంచింది అని ఆరోపించారు. రైతుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ పేర్కొన్నారు.

## వక్ఫ్ ఆస్తుల రక్షణకే చట్టం : ఎంపీ అర్వింద్

వక్ఫ్ బోర్డు ఆస్తులను ఇన్నాళ్లు ఓవైసీ బ్రదర్స్ దొంగచాటుగా అనుభవించారు.. కొందరు కాంగ్రెస్ లీడర్లు కేంద్రం రూపొందించిన కొత్త చట్టాన్ని వ్యతిరేకిస్తున్నారు...' అని ఎంపీ అర్వింద్ అన్నారు. సోమవారం నగరంలోని బీజేపీ ఆఫీస్ లో ఎంపీ మీడియాతో మాట్లాడారు. వక్ఫ్ఆస్తుల రక్షణ కోసమే కేంద్ర ప్రభుత్వం చట్టం తెచ్చిందన్నారు. హైదరాబాద్ చుట్టూ వక్ఫ్ భూములుగా చెబుతున్నవాటిలో చాలా భాగం ఇతరుల నుంచి లాక్కున్నవే ఉన్నాయన్నారు.

1995, 2013లో కాంగ్రెస్ సర్కార్ వక్ఫ్ బోర్డుకు ఇచ్చిన జుడిషియల్ పవర్స్‌తో చాలా మందికి నష్టం వాటిల్లిందన్నారు. ఒక ఆస్తిని వక్ఫ్ బోర్డు తనదిగా ప్రకటిస్తే ఎవరూ ఏమీ చేయలేని రీతిలో కాంగ్రెస్ సర్కార్ అధికారాలు కట్టబెట్టిందన్నారు. ఈ సూపర్ పవర్స్‌తో వక్ఫ్ బోర్డు ప్రతినిధులు గవర్నమెంట్ భూములు సొంతం చేసుకున్నారని ప్రైవేట్ వ్యక్తుల ఆస్తులు లాక్కొని ఖాతాలో వేసుకున్నారన్నారు.

అప్పీల్ చేసుకోడానికి వీలులేని అధికారాలు చెలాయించి దోపిడీకి పాల్పడ్డారన్నారు. ఇందులో ఓవైసీ బ్రదర్స్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు ఉన్నారని ఆరోపించారు. అవినీతి, అక్రమాల వల్ల వక్ఫ్ ఇన్‌కమ్ గడిచిన ఆరేళ్లలో గణనీయంగా తగ్గిందన్నారు. గతంలో సున్నీ తెగకు చెందిన వారే బోర్డులో సభ్యులుగా ఉండేవారని కేంద్రం తెచ్చిన కొత్త చట్టంతో అన్ని వర్గాల ప్రజలు సభ్యులుగా ఉంటారన్నారు.

కోడి ప్రతి రోజు కూసినట్లు..

ప్రతి కోడి పొద్దునే కూసి తన వల్లే తెల్లారినట్లు భావించినట్లుగా పసుపు బోర్డు తమ వల్లే వచ్చిందని లీడర్లు ప్రచారం చేసుకుంటున్నారని ఎంపీ అర్వింద్ విమర్శించారు. రైతు మహెూత్సవాలకు వచ్చిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , తుమ్మల నాగేశ్వర్‌రావు కూడా పసుపు బోర్డు విషయంలో ఇలాగే కామెంట్ చేశారన్నారు. అయితే బోర్డు సాధనకు ఎవరు ఏమి చేశారో అంతరాత్మకు తెలుస్తుందన్నారు. జిల్లాలో పసుపు బోర్డు ఆఫీస్ ఏర్పాటుకు వాడకంలో లేని రూరల్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ బిల్డింగ్ ఇవ్వమని స్టేట్ గవర్నమెంట్‌కు లెటర్ రాయగా సమాధానం లేదన్నారు. అర్బన్ ఎమ్మెల్మే ధన్‌పాల్ సూర్యనారాయణ, నేషనల్ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ జిల్లా ప్రెసిడెంట్ దినేష్ కులాచారి, మాజీ ఫ్లోర్ లీడర్ స్రవంతిరెడ్డి తదితరులుఉన్నారు.

## టూరిస్టులపై కాల్పులు..

**ఉగ్రవాదుల కోసం ఆర్మీ వేట**

పహెల్‌గామ్‌లో భద్రత కట్టుదిట్టం చేశారు. అదనపు బలగాలను మోహరించింది ఆర్మీ. ఉగ్రవాదుల కోసం కూంబింగ్ కొనసాగుతోంది. ట్రెక్కింగ్ చేసే ప్రాంతం కావడంతో రోడ్డు సదుపాయం సరిగ్గా లేదు. కూంబింగ్ కోసం వెళ్లే భద్రతా బలగాలే టార్గెట్‌గా ట్రాప్‌లు ఏర్పాటు చేసే అవకాశం ఉండటంతో హైఅలర్ట్ ప్రకటించారు. ఆ ప్రాంతాన్ని తమ స్వాధీనంలోకి తీసుకున్నాయి భద్రతా బలగాలు.

**కేంద్రం హెచ్చరికలు జారీ**

పర్యాటకులు, భక్తులు టార్గెట్‌గా కశ్మీర్‌లో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వం ఇటీవలే హెచ్చరించింది. నిఘా వర్గాలు అనుమానించినట్టే ఇప్పుడు టూరిస్టులపై టెర్రరిస్టులు కాల్పులు జరపడం కలకలం రేపుతోంది.

**వెకేషన్ టైమ్‌లో టెర్రర్ అటాక్**

భూతల స్వర్గంగా పేరుగాంచిన జమ్మూ కశ్మీర్‌కు సమ్మర్‌లో పర్యాటకులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. ప్రస్తుతం కశ్మీర్‌లో టూరిజం సీజన్ నడుస్తోంది. దేశవిదేశాల నుంచి పర్యాటకులు తరలివస్తున్నారు. ఇలాంటి పీక్ టైమ్ చూసి.. ఉగ్రవాదులు దాడులు చేశారంటే పక్కా ప్లాన్డ్ అని తెలుస్తోంది. పర్యాటకులను భయపెట్టి కశ్మీర్‌కు రాకుండా చేయడమే వారి టార్గెట్‌గా కనిపిస్తోంది.

## హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం తోడ్పాటుతో నూతన దిశగా అడుగులు - ఎంపీ ఈటల కామెంట్స్

జీనోమ్, సైన్స్ అండ్ టెక్నాలజీకి హైదరాబాద్ కేంద్రం కావడం గర్వకారణంగా ఉందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఇవాళ హైదరాబాద్ లో ఐఐసీటీలో స్టార్ట్ అప్ కాంక్లేవ్ లో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ తో కలిసి పాల్గొన్న ఈటల రాజేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం రంగ సంస్థలకు ఇవాళ హైదరాబాద్ నిలయాంగా మారిందని అనేక రంగాల్లో దూసుకుపోతున్న ఈ నగరం కేంద్ర ప్రభుత్వ సహకారంతో భవిష్యత్ లో మరింత గొప్పగా తన స్థానం నిలబెట్టుకోబోతున్నదని ఆశిస్తున్నామన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చే భారత దేశం అత్యంత వేగంగా అభివృద్ధి పంథాలో దూసుకుపోతున్నదన్నారు.

గతంలో ప్రపంచంలో 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత దేశం మోడీ పాలనలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందన్నారు. ఒక నాడు ఏదో ఓ దేశం, ప్రపంచ బ్యాంకు సహకారం అందిస్తే తప్ప తన కాళ్లమీద తాను నిలబడని భారతదేశం ఇవాళ మోడీ పాలనలో ఇండియా అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్నదని అన్నారు. ఒకప్పుడు వ్యవసాయం, ఫార్మా, ఇతర రంగాల్లో ఏదైనా అభివృద్ధి జరిగితే ఆ పరిజ్ఞానం 30 ఏళ్ల వరకు మన దేశానికి వచ్చేది కాదు. కానీ ఇప్పుడు ప్రపంచంలో ఏ మూలన ఏం జరిగినా ఆ తరహా అభివృద్ధి మన దేశంలో ఓ చాలెంజ్ గా తీసుకున్నారని చెప్పారు. ప్రపంచంలో మరే దేశానికి లేని యువ శక్తి భారత్ కు ఉందని యువత కొత్త ఆవిష్కరణలకు మోడీ సర్కార్ అండగా నిలుస్తోందన్నారు. దేశంలోని నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం కేంద్రం రూ. 4 లక్షల కోట్లను బడ్జెట్ లో కేటాయించిందన్నారు.

## స్వార్థంతో మొత్తం స్వరూపాన్నే మార్చేయడం సరికాదు -ఎమ్మెల్సీ విజయశాంతి

ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ప్రముఖ సినీ నటి, కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి ఆసక్తికర పోస్టు పెట్టారు. "అనంతమైన ఈ విశ్వంలో మనిషికి ఆవాసయోగ్యమైన ఏకైక గ్రహం భూమి మాత్రమే. ఇక్కడ ప్రకృతి ప్రసాదించిన వనరుల్ని సరిగా వినియోగించుకుంటేనే.. మనిషి మనుగడ సాఫీగా సాగుతుంది. ఆ వనరుల్లో దేన్ని దుర్వినియోగం చేసినా.. సమస్త మానవాళి జీవనం అస్తవ్యస్తం అవుతుంది. ఈ విషయం తెలిసినప్పటికీ.. మనిషి తన పద్ధతి మార్చుకోవడం లేదు. అభివృద్ధి పేరిట విచ్చలవిడిగా అడవుల్ని నిర్మూలించుకుంటూ పోతున్నాడు. పరిశ్రమల పేరుతో.. గాలి, నీటిని కాలుష్యంలో ముంచెత్తుతున్నాడు. సహజ వనరుల్ని అవసరానికి మించి వినియోగిస్తున్నాడు. తన స్వార్థంతో మొత్తం ప్రకృతి స్వరూపాన్నే మార్చేస్తున్నాడు. ఇంత చేస్తుంటే.. ప్రకృతి ఊరుకుంటుందా..? భూకంపాలు, సునామీలు, వరదలు, కరువులతో హెచ్చరికలు చేస్తూనే ఉంది. కొన్ని సార్లు.. వైరస్‌ల రూపంలోనూ విరుచుకుపడుతోంది. ఈ నేపథ్యంలో భూమి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తు చేస్తోంది.. ఇకనైనా మారుదాం.. ప్రకృతి వనరుల్ని కాపాడుకుందాం. అందరికీ ప్రపంచ ధరిత్రి దినోత్సవ శుభాకాంక్షలు' అంటూ విజయశాంతి ట్వీట్ పెట్టారు.

పంట భూములనూ, పర్యావరణాన్నీ పరిరక్షించుకోవడం పట్ల ప్రజల్లో చైతన్యం కలిగించాల్సిన అవసరముంది. ఇందుకోసం తరచూ అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాలి. విద్యాసంస్థలు, కూడళ్ల దగ్గర ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించడం, ప్రసార మాధ్యమాల ద్వారా సామాన్యులకు అవగాహన కల్పించాలని ఆమె ట్వీట్‌కు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

## ప్రతి వార్డు నుండి కదలి రావాలి కదం తొక్కుతూ

### శనిగరం శ్రీనివాస్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు - పరకాల



పరకాల (ఏప్రిల్ 22 క్రాంతిన్యూస్ ): చరిత్రలో నిలిచేలా రజతోత్సవం గ్రామగ్రామాన పండుగ వాతావరణం ఇప్పటికే సిద్ధమవుతున్న పల్లెలు, పట్టణాలు దేశంలోనే అతిపెద్దగా సభగా రికార్డు సృష్టించే అవకాశం ఈ సభను విజయవంతం చేయాలిలిఈ నెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు సుమారు 1,300 ఎకరాల సువిశాల ప్రదేశంలో ఏర్పాట్లు చకచకా కొనసాగుతున్నాయి.

ఈ సభ నభూతో నభవిష్యత్ అనే విధంగా సభ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సభ కేవలం రాజకీయ కార్యక్రమం కాదని, ఇది ఒక విశాల సంకల్పానికి సాంకేతమని, ఉద్యమాన్ని గుర్తు చేసుకుంటూ, భవిష్యత్తు దిశగా ప్రజల నడిపించే ప్రయత్నం చేసే సభ మాజీ ఎమ్మెల్యే శ్రీ చల్లా ధర్మారెడ్డి గారి ఆదేశాలతో పట్టణం లోనీ 18వ వార్డు లో స్థానిక భారాస నాయకులతో సభ వాల్ పోస్టర్స్ ఆవిష్కరించి ప్రజలకు సభ గురించి చైతన్యం కల్పించారు. ఈ రోజు ఏ గ్రామంలో చూసినా ఏప్రిల్ 27న (ఆదివారం) ఎల్కతుర్తిలో జరిగే తెలంగాణ ఇంటి పార్టీ రజతోత్సవ వేడుకల గురించే చర్చ జరుగుతున్నది. రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఎల్కతుర్తి సభ రికార్డు సృష్టిస్తుందని శనిగరం శ్రీనివాస్ పేర్కొన్నారు..

## గ్రామాల్లో పట్టణాలలో ఎర్రజెండాలు రెపరెపలాడాలి

### మే డే వాల్ పోస్టర్ను విడుదల - సిఐటియు మండల కమిటీ

శంషాబాద్ ఏప్రిల్ 22,క్రాంతిన్యూస్ : శంషాబాద్ మండల మున్సిపల్ పరిధిలో సిఐటియు మండల కమిటీ సమావేశం జరిగింది. అనంతరం మే డే వాల్ పోస్టర్ను విడుదల చేయడం జరిగింది

కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంషాబాద్ మండల కేంద్రంలో అన్ని గ్రామాల్లో అన్ని పట్టణాలలో మే డే సందర్భంగా ఎర్రజెండాలు రెపరెపలాడాలని అన్నారు ప్రపంచ కార్మికులందరూ ఏకమై రక్త తర్పణ ప్రాణ త్యాగాలు చేసి కార్మికులు పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయకపోవడమే కాకుండా ఈ 44 చట్టాలను తొలగించి నాలుగు రకాల కోడ్ లను తెచ్చి కార్మిక చట్టాలను కాలరాశి కార్మికులకు ఏ హక్కు లేకుండా చేయడమే ఈ కేంద్ర ప్రభుత్వం పనిగా పెట్టుకుందని అన్నారు ఈ నాలుగు కోడ్ ల కు వ్యతిరేకంగా ఈ మేడే జరగబోతుందని అన్నారు మేడే జయప్రదం కోసం కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

బిజెపి ప్రభుత్వం ఈ నాలుగు కోడ్ లను రద్దు చేయకుంటే మే 20వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మె జరుగుతుందని అన్నారు బిజెపి ప్రభుత్వం దిగివచ్చి కార్మిక వ్యతిరేకమైన చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేదంటే ఆందోళన పోరాటాలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండలం మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షుడు ప్రవీణ్, జిల్లా సహాయ కార్యదర్శి డి.నాగేష్, జిల్లా కమిటీ సభ్యుడు జయేందర్, మండల కమిటీ సభ్యులు యాదమ్మ, రావేలా సంపత్, సత్తయ్య, గోపాల్, శీను, సాగర్, సిఐటియు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు



## రంగోత్సవంలో రన్నించిన విద్యార్థులకు బహుమతులు అందజేత

### జాతీయ స్థాయి మొదటి బహుమతి పొందిన ఏంజిల్







ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 22 (క్రాంతిన్యూస్ ): రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థి గత నెలలో జరిగిన రంగోత్సవంలో జాతీయస్థాయి పోటీలలో పాల్గొన్న రాజన్నపేట గ్రామానికి చెందిన నమిలికొండ డానియల్– సంతోషి కూతురు ఏంజిల్ ఎనిమిదవ తరగతి చదువుతుంది జాతీయస్థాయిలో నిర్వహించిన పోటీలలో మొదటి బహుమతి గెలుపొందింది. మొదటి బహుమతి పొందిన విద్యార్థి ఏంజెల్ ను పాఠశాల కరస్పాండెంట్ ఎండి లతీఫ్ గోల్డ్ మెడల్ అందజేసి అభినందించారు. ఏంజెల్ తో పాటు కులేరి జెస్సికా స్వీటీ, కొత్త రక్షన్,అలెక్స. కౌశిక్. శ్రీవల్లి. సానియా. రిత్విక్. అద్వైత. ఆరాధ్య. మొత్తం 28 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్, సిల్వర్ మోడల్, బ్రాంజ్ మెడల్, షీల్డ్, మేమెంటో, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శరత్ కుమార్, సంతోష్ కుమార్ డైరెక్టర్లు నయీమా, అష్రఫ్, హమీద ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు,

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

పరకాల,ఏప్రిల్ 22 క్రాంతిన్యూస్ : పరకాల పట్టణ కేంద్రంలో చింతల్ గ్రౌండ్ ఆవరణంలో పరకాల ల్లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే ములుగురి బిక్షపతి పరకాల సీఐ క్రాంతి కుమార్ ఏం సి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి ప్రక్కల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ టోర్నమెంటును ప్రారంభించి నారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బిక్షపతి మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి శారీరికంగా స్నేహభావంతో ఆడుకోవాలి గెలుపు ఓటుములు సహజంగా తీసుకోవాలి మంచిగా ఆట ఆడిన వారికి జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో సెలక్షన్లు అయినప్పుడు తప్పకుండా తగిన గుర్తింపు వస్తుంది అందుకే ప్రతి క్రీడాకారుడు పట్టుదలతో ఆట ఆడి సాధించాలి అప్పుడే వారికి తగిన గుర్తింపు ఊరుకో జిల్లాకు రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తెచ్చే విధంగా ఆటలు ఆడాలని వారు అన్నారు ఈ కార్యక్రమం పాల్గొన్నవారు మాజీ కోఆప్షన్ సభ్యులు ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి పరకాల సమన్వయ కమిటీ నాయకులు దుబాసీ వెంకటస్వామి కొలనుపాక సిద్దు కార్యక్రమం నిర్వాహకులు ఎల్తూరి చిన్ను నీకు లడ్డు మంద టునీట్ వినాయక హాస్పిటల్ యజమాన్యం సతీష్ సెల్ పాయింట్ అఖిల్ ప్రణయ్ రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు





## విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ ద్వారా నూతన ఉత్తేజం

### ఎల్లారెడ్డిపేట ఎంఈఓ హరికృష్ణ


ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 22, (రాజ్యపాలన ప్రతినిధి): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కిషన్ దాస్ పేట్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి జి కృష్ణహరి మాట్లాడుతూ కార్పోరేట్ పాఠశాల లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అందిస్తున్నామని, విద్య తో పాటు, సహ పాఠ్య కార్యక్రమాలు, వివిధ ప్రోగ్రాం లు కార్పోరేట్ పాఠశాలలకు మించి నిర్వహించగల సత్తా ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు ఉచిత విద్యని సద్వినియోగం చేసుకోవాలని



పిలుపు ఇచ్చారు. విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ ద్వారా నూతన ఉత్తేజాన్ని నింపుతుందని దీంతో విద్యార్థులు ఇంకా బాగా చదవగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.సంపత్ కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నేవూరి మానస, మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాల్ రాజ్ యాదవ్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ కులేరి కిశోర్ కుమార్, ఉపాధ్యాయులు నరేష్, రజిత, ప్రశాంత్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎండ పూట బయట తిరగొద్దు

### పరకాల యంపీడీఓ పెద్ది ఆంజనేయులు




పరకాల,ఏప్రిల్ 22 క్రాంతిన్యూస్ : గత రెండు మూడు రోజుల నుండి ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటున్నందున ప్రజలు తప్పని సరి పరిస్థితి ఉంటే తప్ప బయట తిరగ కూడదని పరకాల యంపీడీఓ పెద్ది ఆంజనేయులు సూచన చేశారు ఒక వేళ బయటకు వెళ్లినా వెంట గొడుగు మంచినీళ్లు తీసుకెళ్లాలని అన్నారు.

ఎండ తీవ్రత వల్ల గ్రామాలలో మంచి నీటి ఎద్దడి రాకుండా పంచాయతీ కార్యదర్శులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి ఏవైనా ఇబ్బందులు ఉంటే మండల పంచాయతీ అధికారి ఆర్.డబ్ల్యు.యస్ ఏఈతో సంప్రదించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని అలాగే పారిశుద్ధ్యం విషయంలో ఎప్పటి కప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని దోమల బెడద లేకుండా ఫాగింగ్ కూడా చేపించాలని ఆదేశించారు. ఏదైనా సమస్య ఉంటే యంపీడీఓ దృష్టికి తెస్తే ఉన్నతాధికారులకు పంపించి త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని అన్నారు అలాగే గ్రామాలలో ఏ.యన్.యం లు ఆశాల వద్ద ఓ ఆర్ యస్ పాకెట్లు అందుబాటులో ఉంచ వలసినదిగా మండల వైద్యాధికారి ని కోరారు.

## కేటీఆర్ చేతుల మీదుగా “ఛలో వరంగల్”

### బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుక వాల్ పోస్టర్ ఆవిష్కరణ

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




కుత్బుల్లాపూర్, 22 ఏప్రిల్(క్రాంతిన్యూస్ ): నగరంలోని నంది హిల్స్ లోని కేటీఆర్ నివాస కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆధ్వర్యంలో రూపొందించబడిన “ఛలో వరంగల్” బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకల వాల్ పోస్టర్ ను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు కుత్బుల్లాపూర్ నుంచి భారీ సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు ఇబ్బంది కలుగకుండా ధాన్యం సేకరించాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ


- నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలి
- మిల్లుల అలాట్మెంట్ జరగని కొనుగోలు కేంద్రాల ధాన్యాన్ని ఇంటర్మీడియట్ గోదాము లకు తరలించాలి
- ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద 2 లారీలను అందుబాటులో పెట్టాలి
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలి
- ధాన్యం కొనుగోలు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్

రాజన్న సిరిసిల్ల,ఏప్రిల్ 22 క్రాంతిన్యూస్ : యాసంగి పంట కొనుగోలు లో రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన వరి ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అధికారులను ఆదేశించారు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్షించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. మన జిల్లాలో ఇప్పటి వరకు 241 కొనుగోలు కేంద్రాలకు గాను 239 కేంద్రాల ప్రారంభం చేసి 198 కొనుగోలు కేంద్రాల నుంచి 16 వేల 22 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు.సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసిల్దార్ లు సిరిసిల్లలో అపెరల్ పార్క్ లో మరియు ఇతర చోట్ల అవసరమైన ఇంటర్మీడియట్ గోదాములను గుర్తించి ధాన్యం తరలింపు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ట్యాగ్ చేసిన రైస్ మిల్లర్లకు సామర్థ్యం ప్రకారం ధాన్యం అలాట్మెంట్ చేయాలని అన్నారు. మిల్లు అలాట్మెంట్ కాని కోనుగోలు కేంద్రాలకు సమీపంలో గల అపెరల్ పార్క్ లో ఇంటర్మీడియట్ గోదాము నందు ధాన్యం భద్రత కోసం బుక్ చేయాలని అన్నారు రైస్ మిల్లుల సమస్య కారణంగా ఎక్కడా ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడానికి వీలు లేదని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలని కలెక్టర్ సూచించారు.రైస్ మిల్లులకు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని,ప్యాడీ క్లీనర్, టార్పాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో పెట్టుకొవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించి భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు.సిరిసిల్ల జిల్లాలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని అన్నారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద 2 లారీలను అందుబాటులో పెట్టాలని, ధాన్యం రవాణా ఎటువంటి ఇబ్బందులు ఉండవద్దని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి, డిఏఓ అఫ్జలి బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, పౌర సరఫరాల శాఖ అధికారులు రజిత, వసంత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



KR TV క్రాంతి
ఆంధ్రప్రదేశ్
epaper.krtvnews.com

# మళ్లీ తెరపైకి చింతమనేని.. ఈసారి సాక్షి ఆఫీస్ పైకి

గతంలో టీడీపీ హయాంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దూకుడు గురించి అందరికీ తెలిసిందే. ఓ మహిళా ఎమ్మార్వోతో ఆయన ప్రవర్తన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. ఆ తర్వాత టీడీపీకి కూడా అది కాస్త ఇబ్బందిగా మారింది. మళ్లీ ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చాక మరోసారి చింతమనేని వార్తల్లో వ్యక్తిగా మారారు. ఈసారి ఆయన సాక్షి ఆఫీస్ పై దాడి చేశారని అంటున్నారు. తనపై తప్పుడు వార్తలు రాసినందుకు నిలదీయడానికి మాత్రమే వచ్చానని ఆయన చెబుతున్నారు. ఇందులో నిజం ఎంతున్నా.. మరోసారి చింతమనేని వార్తల్లోకెక్కడం, అది కూడా దాడి చేశారని ఆయనపై ఆరోపణలు రావడం టీడీపీ అధిష్టానానికి తలనొప్పిగా మారింది.

టీడీపీలో చింతమనేని ఫైర్ బ్రాండ్. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చాక, మహిళా ఎమ్మార్వోపై దాడి చేశారంటూ ఆయనపై ఆరోపణలు వచ్చాయి. ఆయన ప్రవర్తన సమర్థనీయంగా లేనట్టు వీడియో సాక్ష్యాలు కూడా ఉండటంతో ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది. ఆ ఫలితం 2019లో కనపడింది. ఆ ఎన్నికల్లో ఆయన ఓడిపోయారు. తిరిగి 2024 ఎన్నికల్లో చింతమనేని దెందులూరు ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే ఈసారి మరో వివాదంతో ఆయన మళ్లీ టాక్ ఆఫ్ ది టౌన్ గా మారారు.

## ఆఫీస్ పై దాడి..?


ఏలూరు జిల్లా సాక్షి కార్యాలయంపైకి ఆయన దాడికి వెళ్లారంటూ వీడియోలను సాక్షి మీడియా బయటపెట్టింది. కార్యాలయంలోని ఫర్నిచర్, కంప్యూటర్లు దెబ్బతిన్నట్టుగా కొన్ని వీడియోలను పోస్ట్ చేశారు. చింతమనేని, ఆయన అనుచరులు, టీడీపీ కార్యకర్తలతో కలిసి సాక్షి ఆఫీస్‌లో దౌర్జన్యానికి పాల్పడ్డారని, ఆఫీస్ లోని కంప్యూటర్లు ధ్వంసం చేశారని అంటున్నారు.

## అసలు కారణం ఏంటి..?

దెందులూరు నియోజకవర్గానికి చెందిన దాసరి బాబూరావు అనే వ్యక్తికి చెందిన పొలంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అనుచరులు అక్రమంగా గ్రావెల్ తవ్వుతున్నారని అంటున్నారు. అయితే సదరు బాబూరావు టీడీపీ ఆఫీస్ కి వెళ్లడం, అక్కడ ఆత్మహత్యాయత్నం చేయడం సంచలనంగా మారింది. ఈ ఆత్మహత్యాయత్నానికి ఎమ్మెల్యే చింతమనేని కారణం అంటూ సాక్షిలో కథనం వచ్చింది. దీన్ని ఎమ్మెల్యే ఖండించారు. వివరాలు తెలుసుకోకుండా వార్తలు రాశారని, తనకి సంబంధం లేకపోయినా తన పేరుని అందులో చేర్చారని ఆయన అంటున్నారు. ఆ విషయం కనుక్కోడానికే తాను సాక్షి ఆఫీస్ కి వచ్చానంటున్నారు చింతమనేని. అంతేకానీ తాను అక్కడ ఎలాంటి గొడవ చేయలేదని చెబుతున్నారు.

సాక్షి వెర్షన్ మాత్రం మరోలా ఉంది. చింతమనేని సదరు రిపోర్టర్ తో ఫోన్ లో మాట్లాడుతున్న వీడియోని కూడా సాక్షి సోషల్ మీడియాలో ఉంచింది. చింతమనేని వల్లే బాబూరావు అనే వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేశారని వైసీపీ కూడా ఆరోపిస్తోంది. ఇక సాక్షి ఆఫీస్ పై దాడి అంటూ కొన్ని వీడియోలను సోషల్ మీడియాలో వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు వైరల్ చేస్తున్నారు. తనపై కావాలనే రాజకీయ ఆరోపణలు చేస్తున్నారంటూ చింతమనేని చెప్పడం విశేషం. మరి చింతమనేని విషయంలో నిజానిజాలు ఏంటో నిలకడమీద తెలియాల్సిందే. అయితే ఆయన రోడ్డెక్కడం, సాక్షి తమపై దాడి జరిగిందని చెప్పడం మాత్రం సోషల్ మీడియాలో సంచలనంగా మారాయి.

# ఎమ్మెల్సీ దువ్వాడపై వేటు..


Yuvajana Sramika Rythu Congress Party

తాడేపల్లి
ఏప్రిల్ ౨౨, ౨౦౨౫

పత్రికా ప్రకటన

పార్టీ అధ్యక్షులు శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, శాసన మండలి సభ్యులు శ్రీ దువ్వాడ శ్రీనివాస్ గారిని పార్టీ నుండి సస్పెండ్ చేయడమైనది.

పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడినట్లు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో పార్టీ క్రమశిక్షణా కమిటీ సిఫార్సుల మేరకు పార్టీ అధ్యక్షుల వారు ఈ నిర్ణయం తీసుకోవడమైనది.

- పార్టీ కేంద్ర కార్యాలయం



ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టు వైసీపీ ఓ ప్రకటన విడుదల చేసింది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినట్లు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో, పార్టీ క్రమశిక్షణ కమిటీ సిఫార్సుల మేరకు అధ్యక్షులు జగన్ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ దువ్వాడను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్టు పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. ఈ సస్పెన్షన్ ఊహించినదే అయినా ఇప్పటికే బాగా ఆలస్యం అయినట్టు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. అయితే ఇప్పటికైనా దువ్వాడను సస్పెండ్ చేయడం సంతోషమేనని కొందరు అంటున్నారు.

## కేరాఫ్ మాధురి..

వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత చాలామంది తమకు తాముగా జగన్ కి దూరం అవుతున్నారు. మరికొందరు సైలెంట్ గా ఉంటున్నారు. మిగిలిన వారిలో ఎమ్మెల్సీ పదవిలో ఉన్నా కూడా దువ్వాడలాంటి వారిని జగన్ దూరంగా పెట్టడం మాత్రం విశేషమే. గతంలో ఎమ్మెల్సీ అనంతబాబు వ్యవహారం కూడా వైసీపీలో సంచలనంగా మారింది. అప్పట్లో ఆయన్ను పార్టీనుంచి దూరం పెట్టినా, తర్వాత అనధికారికంగా ఆయన జగన్ కు దగ్గరయ్యారు. విమర్శలొచ్చినా కూడా జగన్ కానీ, వైసీపీ కానీ పట్టించుకోలేదు. ఆ తర్వాత వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత దువ్వాడ వ్యవహారం సంచలనంగా మారింది. మొదట్లో కుటుంబ కలహాలంటూ కొంతమంది కొట్టిపారేశారు. కానీ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి వ్యవహారం రోజు రోజుకీ శృతి మించడంతో చివరకు పార్టీ సస్పెన్షన్ వేటు వేసింది.

దువ్వాడ వ్యవహారంలో ఇప్పటికే వైసీపీ ఉదారంగా వ్యవహరించినట్టు తెలుస్తోంది. కుటుంబ వ్యవహారాన్ని చక్కబెట్టుకునేందుకు ఆయనకు కొన్ని ఛాన్స్ లు ఇచ్చినా ఫలితం లేకుండా పోయింది. ముందుగా ఆయన్ను టెక్కలి నియోజకవర్గ ఇన్ చార్జ్ పదవి నుంచి తప్పించారు. ఆ తర్వాత ఇటీవల కరెంటు బిల్లు కట్టకుండా, అధికారుల్ని తిట్టిన ఆడియో ఒకటి వైరల్ గా మారింది. మాధురి విషయం ఉండనే ఉంది. వీటన్నిటినీ పరిగణలోకి తీసుకుని ఆయనపై పార్టీ సస్పెన్షన్ వేటు వేసినట్టు తెలుస్తోంది.

## పీఏసీ తొలి మీటింగ్ లోనే సంచలనం..

పొలిటికల్ అఫైర్స్ కమిటీని ఇటీవలే జగన్ ప్రక్షాళణ చేశారు. కొత్త కమిటీ తొలి మీటింగ్ లోనే ఆయన సంచలన నిర్ణయాలు తీసుకున్నట్టు తెలుస్తోంది. దువ్వాడపై సస్పెన్షన్ వేటు వేయడంతోపాటు పార్టీ పరంగా కూడా కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు జగన్. అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షులుగా గుడివాడ అమర్నాథ్ ని నియమించారు. అదే సమయంలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షులుగా కె.కె. రాజుని నియమించినట్టుగా పార్టీ ప్రకటించింది.

## జూలు విదిల్చినట్టేనా..?

అధికారం కోల్పోయిన తర్వాత జగన్ ఎక్కువగా బెంగళూరులో మకాం పెట్టేవారు. అప్పుడప్పుడు ఆయన ఏపీకి వచ్చేవారు, తిరిగి వెంటనే బెంగళూరు వెళ్లేవారు. ఇటీవల కొంతకాలంగా పార్టీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డి కూడా ఎవరికీ అందుబాటులో ఉండటం లేదు. తాజాగా సజ్జల రీఎంట్రీ ఇచ్చారు. ఇటు జగన్ కూడా పీఏసీ పేరుతో కొత్త టీమ్ ని ఏర్పాటు చేసుకుని, దానికి సజ్జలను కోఆర్డినేటర్ గా నియమించారు. ఈ టీమ్ తాజాగా భేటీ అయింది. ఈ భేటీలోనే కొత్త నిర్ణయాలు తీసుకున్నారు జగన్. రాబోయే రోజుల్లో వైసీపీ నేతలు ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

# టీడీపీ నేత దారుణ హత్య..

### షాక్ లో లోకేష్




ఒంగోలులో టీడీపీ నేత ముప్పవరపు వీరయ్య చౌదరి దారుణ హత్య సంచలనంగా మారింది. ఆయన సంతనూతలపాడు నియోజకవర్గానికి చెందిన నాయకుడు. మాజీ ఎంపీపీ, ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి అధికార ప్రతినిధిగా కూడా ఉన్నారు. నియోజకవర్గంలో టీడీపీకి కీలక నేతగా ఉన్న వీరయ్య చౌదరి హత్య జిల్లాలోనే కాదు, రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది.

## కత్తులతో దాడి..

వీరయ్య చౌదరి ఒంగోలు లోని తన ఆఫీస్ లో ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు ఒక్కసారిగా అక్కడికి వచ్చి దాడికి తెగబడ్డారు. ఒంగోలు లోని పద్మ టవర్స్ లో ఆయన కార్యాలయం ఉంది. ముసుగులు వేసుకుని అక్కడికి వచ్చిన ముగ్గురు వ్యక్తులు నేరుగా ఆఫీస్ లోకి దూసుకెళ్లారు. కత్తులతో అత్యంత పాశవికంగా నరికి చంపారు. దాడిలో వీరయ్య తీవ్ర గాయాలపాలయ్యారు. ఆయన చనిపోయాడని నిర్ధారించుకున్న తర్వాతే వారు పారిపోయినట్టు తెలుస్తోంది. కొన ఊపిరితో ఉన్నాడనే అనుమానంతో వీరయ్యను స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. అయితే ఆయన అప్పటికే చనిపోయినట్టు వైద్యులు ధృవీకరించారు.

## షాక్ లో లోకేష్..

నారా లోకేష్ తో కూడా వీరయ్య చౌదరికి సాన్నిహిత్యం ఉంది. లోకేష్ యువగళం పాదయాత్ర సంతనూతలపాడు నియోజకవర్గానికి చేరినప్పుడు వీరయ్య కూడా అందులో పాల్గొన్నారు. "సంతనూతలపాడు నియోజకవర్గం టీడీపీ నేత, పార్టీ అధికార ప్రతినిధి వీరయ్య చౌదరి హత్య వార్త నన్ను షాక్ కు గురిచేసింది. ఒంగోలులోని తన కార్యాలయంలో వీరయ్య చౌదరిని దుండగులు అంత్యత కిరాతకంగా నరికి చంపడం దారుణం. యువగళం పాదయాత్రలో నాతోపాటు అడుగులు వేసిన వీరయ్య చౌదరి పార్టీలో ఎంతో క్రియాశీలకంగా పనిచేసారు. హంతకులపై కఠినచర్యలు తీసుకోవాల్సిందిగా ఇప్పటికే పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించాం. వీరయ్య చౌదరి కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుంది." అంటూ లోకేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. ట్విట్టర్లో కూడా ఆయన తన సంతాప సందేశం ఉంచారు.

ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు కూడా వీరయ్య మృతిపై స్పందించారు. ఈ హత్యోదంతాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. పార్టీలో వీరయ్య ఎంతో చురుగ్గా ఉండేవారని అన్నారు చంద్రబాబు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీస్ డిపార్ట్ మెంట్ ని ఆదేశించారు. వీరయ్య హత్య ఘటనపై స్పందించిన హోం మంత్రి అనిత.. జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడారు. నిందితులను వెంటనే పట్టుకోవాలని ఆదేశించారు.

# నెలకు 50 కోట్లు ?



ఏపీ లిక్కర్ స్కాం అనగానే రాజ్ కేసిరెడ్డి పేరే వినిపించింది ఇన్నాళ్లూ. విజయసాయిరెడ్డి సైతం కర్త, కర్మ, క్రియ అంతా కసిరెడ్డేనని ఫిక్స్ చేసేశారు. ఎట్టకేళకు కేసిరెడ్డిని సీఐడీ అరెస్ట్ చేయడంతో.. అసలు మద్యం దందా ఎలా జరిగిందనే మేటర్ బయటకు వస్తోంది. విచారణలో ఆసక్తికర విషయాలు, కొత్త పేర్లు వెల్లడవుతున్నాయి. లిక్కర్ స్కాంలో కూడా.. ఇసుక మాఫియానే కీ రోల్ ప్లే చేసిందని తెలుస్తోంది. ఇంతవరకూ ఎప్పుడూ వినిపించని బల్లం సుధీర్ అనే పేరు బయటకు వచ్చింది. కేసిరెడ్డి తర్వాత అతనే కీలక వ్యక్తి అని చెబుతున్నారు.

## సిట్ చేతిలో కీలక సమాచారం!

## సిట్ చేతిలో కీలక సమాచారం!

విచారణలో ఆసక్తికర విషయాలు, కొత్త పేర్లు వెల్లడవుతున్నాయి. లిక్కర్ స్కాంలో కూడా.. ఇసుక మాఫియానే కీ రోల్ ప్లే చేసిందని తెలుస్తోంది. ఇంతవరకూ ఎప్పుడూ వినిపించని బల్లం సుధీర్ అనే పేరు బయటకు వచ్చింది. కేసిరెడ్డి తర్వాత అతనే కీలక వ్యక్తి అని చెబుతున్నారు.

బియాండ్ కాఫీ. అదో లగ్జరీ కాఫీ షాప్. దాని ఓనరే బల్లం సుధీర్. రాజ్ కేసిరెడ్డికి చాలా క్లోజ్. ఇప్పటికే లిక్కర్ స్కాం కేసులో అవినాష్ రెడ్డి, చాణక్య రాజు, కిరణ్ పేర్లు బయటకు రాగా.. తాజాగా బల్లం సుధీర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. వీళ్లంతా కేసిరెడ్డికి అత్యంత సన్నిహితులే కావడం ఆసక్తికరం

## సిట్ చేతిలో కీలక సమాచారం!

ఏపీ సిట్ అధికారులు రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా 50 మందికి సంబంధించిన నివాసాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. అందులో కీలక ఆధారాలు లభించాయి. ఆ ఆధారాల్లో బల్లం సుధీర్ పేరు ప్రముఖంగా తెరపైకి వచ్చినట్టు సమాచారం. ఈ సోదాల్లో రాజ్ కేసిరెడ్డితో సమానంగా బల్లం సుధీర్ వ్యవహరించారని పోలీసుల విచారణలో తేలిందని అంటున్నారు.

## సాండ్, లిక్కర్.. ఏపీలో దందాలు

బల్లం సుధీర్‌ను ఝశ్రీశ్రీఅతీఝఝజూశ్రీవఎలోకి ఆహ్వానించింది రాజ్ కేసిరెడ్డేనట. ఆ తర్వాత ఖనిజ, ఇసుక మైనింగ్ దందాలోకీ తీసుకొచ్చారట. అటునుంచి.. ఏపీ లిక్కర్ బిజినెస్ లోనూ కీ రోల్ పోషించారని సమాచారం. రెగ్యులర్‌గా జూబ్లిహిల్స్ ఆఫీస్ నుంచి ఈ వ్యవహారాలన్నీ బల్లం సుధీర్ పర్యవేక్షించారని చెబుతున్నారు. రాజ్ కేసిరెడ్డికి సంబంధించిన వ్యవహారాలన్నింటినీ బల్లం సుధీరే చూసేవారని అధికారులు గుర్తించారట. దీంతో ఈ స్కాంలో ఆయన పాత్ర ఏ మేరకు ఉందనే దానిపై సిట్ అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

# రోడ్డుపై కార్పెట్లు మడతపెట్టిన మంత్రి నిమ్మల.. ఎందుకంటే..?

ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సోషల్ మీడియాలో బాగా ఫేమస్. జనంతో ఆయన మమేకమయ్యే వీడియోలు ఎన్నికల ముందు, తర్వాత కూడా బాగా వైరల్ అవుతున్నాయి. తాజాగా ఆయన వీడియో మరోసారి వైరల్ గా మారింది. తన నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఆయన కార్పెట్లు మడతపెడుతున్న వీడియో అది. అసలింతకీ మంత్రి నిమ్మల రోడ్డుపై కార్పెట్లు ఎందుకు మడతేశారు. ఆ కార్పెట్ వేసిన అధికారులకు ఎందుకు వార్నింగ్ ఇచ్చారు..? అసలేంటి కథ..?

## సోకులొద్దు..

డ్రైనేజీ నిర్మాణాలకు కూడా టెంకాయ కొట్టి శంకుస్థాపన చేసినట్టు హడావిడి చేసే రోజులివి. పబ్లిక్ టాయిలెట్స్ ఓపెనింగ్ కి కూడా లక్ష ల రూపాయలు ఖర్చు చేసి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి రిబ్బన్లు కట్ చేసే కాలమిది. వార్డు కార్పొరేటర్ వస్తున్నారంటేనే రెడ్ కార్పెట్ పరచి అధికారులు స్వాగతం చెప్పిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇక ఒక మంత్రి వస్తున్నారంటే ఇంకెంత హడావిడి ఉంటుందో ఊహించుకోవచ్చు. మంత్రి నిమ్మల రామానాయుడు విషయంలో కూడా అధికారులు ఇలాగే ప్రవర్తించారు. తన నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనేందుకు మంత్రి నిమ్మల రాగా ఆయన కోసం కార్పెట్ పరిచారు. కారు దిగిన దగ్గర్నుంచి శిలా ఫలకం వరకు కార్పెట్ వేశారు. అయితే మంత్రి మాత్రం ఈ కార్పెట్ సంస్కృతి తనకు నచ్చదని చెప్పారు. అంతే కాదు, మరోసారి ఇలా ఎవరూ చేయకుండా తానే స్వయంగా ఆ కార్పెట్ ని మడతవేసుకుంటూ వచ్చారు. స్వయంగా మంత్రే తనకు వేసిన కార్పెట్ ని రోడ్డుపై మడత వేసుకుంటూ వెళ్తుండే సరికి అక్కడికి వచ్చినవారంతా షాకయ్యారు.

## పరదాలు, కార్పెట్లు జగన్ కి..

కార్పెట్ మడత వేస్తూ పనిలో పనిగా మాజీ సీఎం జగన్ కి కూడా కౌంటర్లిచ్చారు మంత్రి నిమ్మల. పరదాలు, కార్పెట్లు జగన్ కి అలవాటన్నారు. పరామర్శలకు వచ్చినా కూడా ఆయన పరదాలు కట్టించుకునేవారని, టెంట్లు వేసుకునేవారని సెటైర్లు పేల్చారు. మంత్రి నారా లోకేష్ కూడా ఈ పరదాల విషయంలో జగన్ ని ఓ రేంజ్ లో ట్రోల్ చేసేవారు. గతంలో జగన్ ను పరదాల సీఎం అనేవారు లోకేష్. తాము అధికారంలోకి వచ్చాక, పరదాల సంస్కృతికి ఫుల్ స్టాప్ పెట్టామని ఇప్పటికే పలుమార్లు చెప్పారాయన. అదే బాటలో మంత్రి నిమ్మల కూడా కార్పెట్లు తీసేయాలని అధికారులకు సూచించారు. కార్పెట్లు వేస్తే సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు.



## వైరల్ వీడియోలు..

టీడీపీలో మంత్రి నిమ్మలని వైసీపీ కూడా ఓ రేంజ్ లో ట్రోల్ చేస్తుంది. మీకు 15వేలు, మీకు 15వేలు అంటూ ఎన్నికల్లో ఆయన చేసిన ప్రచారాన్ని ఇప్పుడు వైసీపీ నేతలు వెటకారం చేస్తూ వీడియోలు పెడుతున్నారు. సాక్షాత్తూ జగన్ కూడా మంత్రి నిమ్మల వ్యాఖ్యల్ని ఇమిటేట్ చేశారు. అందుకేనేమో ఇప్పుడు నిమ్మల, జగన్ పై రివర్స్ అటాక్ మొదలు పెట్టారు. పరదాలు, కార్పెట్లు జగన్ కి అలవాటని.. కూటమి ప్రభుత్వంలో అలాంటి ఆనవాయితీలు వద్దని చెప్పారు.

మన క్రాంతి
ఇది వాస్తవ పత్రిక...
బుధవారం 23 ఏప్రిల్ 2025

# పైసలు ఉంటే పనులు జరిగిపోతాయి

- ప్రజలకు ఇబ్బంది కలిగితే మాకేంటి
- ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు





ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 22, (క్రాంతిన్యూస్ ): రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారిపై ఎస్ ఆర్ ధర్మ బాద్ కారంపొడి ప్యాకింగ్ దుకాణం పై స్థానికులు ఫిర్యాదు చేసిన అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. జడవాసాల మధ్య కారంపొడి ఫ్యాక్టరీ ప్రారంభించడంతో ప్రధాన రహదారిపై వాహనదారులు. చుట్టుపక్కల ఎల్లవారు తీవ్ర ఇబ్బందులు పడతారని కాలనీవాసులు గ్రామపంచాయతీ లో ఫిర్యాదు చేసిన ఈవో, ఎంపీ ఓ తూతూ మంత్రంగా విచారణ చేపట్టి చేతులు దులుపుకున్నారు. దీంతో దుకాణ యజమాని కారంపొడి మిషన్లను పెట్టి తీరుతామని అధికారుల అండదండలతో దుకాణం ప్రారంభించాడు. కాలనీవాసులు ఫిర్యాదు చేసిన కాసులు ఇస్తే ఏ పనైనా చేస్తామనే తీరుగా అధికారులు ఉన్నారని పలువురు కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. అధికారులు చేసిన పనికి తాము ఎంతవరకైనా వెళ్తామని కాలనీవాసులు అన్నారు. ఈవో, ఎంపీ ఓ, ఎంపీడీవోలపై ఫిర్యాదు చేయడానికి కూడా తాము సిద్ధమని కాలనీవాసులు అన్నారు. కాలనీవాసులు ఫిర్యాదు చేస్తే అధికారులు మాత్రం దుకాణ యజమానికి వత్తాసు పలుకుతూ మీరు అక్కడికి వెళ్తే పనవుతుంది అని వారికి సలహాలు కూడా ఇచ్చారని పలువురు కాలనీవాసులు అన్నారు. డబ్బులు ఉంటే ఎవరు ఎదురు తిరిగిన వారిని డబ్బులతో కొనయాలని చూస్తున్నారని కాలనీవాసులో ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి తమకు ఇబ్బందికరంగా మారిన కారంపొడి దుకాణంను తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు. లేనిపక్షంలో మాకు కూడా లీగల్ గా ఎలా వెళ్లాలో తెలుసునని అన్నారు. కొందరు స్థానికంగా ఉంటున్నవారు అమ్ముడుపోయి వారికి వత్తాసు పలుకుతున్నారని కాలనీవాసులు ఆరోపించారు. ప్రజలకు ఇబ్బంది కలిగితే కాలనీవాసులు చేసే ఆందోళనలకు అధికారులు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా పౌష్టికాహార పక్షోత్సవ ముగింపు కార్యక్రమం



కొనకంచి ఏప్రిల్ 22 (క్రాంతిన్యూస్ ): చిల్లకల్లఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీ భార్గవి ఏసిడిపిఓ నాగమణి ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో కొనకంచి అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవ ఆఖరి రోజు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొనకంచి ప్రభుత్వ ఆయుర్వేదిక్ డాక్టర్ వాణి గర్భిణీలకు పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి హెల్తీ లంచ్ బాక్స్ చాలెంజ్ గురించి తెలియజేసి పౌష్టికాహార ఆవశ్యకతను తెలియ చేసి కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ సున్నుండలు, ఖర్జూరాలు పండ్లు, పంచిపెట్టారు. ఎమ్మెస్ కే తేజో రమా మాట్లాడుతూ కమ్యూనిటీలో టెలివిజన్ మొబైల్ ఫోన్లతో గడిపే సమయాన్ని తగ్గించాలని బహిరంగ ఆటలు కుటుంబ ఆధారిత కార్యక్రమాల్లో పాల్గొవాలని ఫోన్లతో గడిపే వారికి రేడియేషన్ ప్రభావం కలిగి అనారోగ్యానికి గురవుతారని తెలియజేశారు. అంగన్వాడీ కార్యకర్త లక్ష్మీ మాట్లాడుతూ కుటుంబ భోజన అవగాహన సెషన్ కుటుంబ సభ్యులందరూ రౌండ్ టేబుల్ సమావేశం లాగా కలసి కూర్చుని భోజనం చేయాలని వారు తీసుకునే ఆహార పదార్థాల్లో ఉండే పోషకాలపై చర్చించుకోవాలని, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తిని ఆనందంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

## సుంకరి సంపత్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి



ఉపాధిహామీ కార్మికులకు పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్ జిల్లా అధికార యంత్రం డిమాండ్ చేశారు. ఈరోజు వీణవంక మండలంలోని ఎలుబాక గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కార్మికుల యొక్క సమస్యల్ని తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు మూడు నెలలుగా చేసిన పనికి కూలి డబ్బులు పడడం లేదని అదే విధంగా చేసిన పనికి కూలి గిట్టుబాటు కావడం లేదని అన్నారు. రోజుకు 200 నుండి 250 రూపాయలు మాత్రమే పడుతున్నాయని. చట్టంలో పేర్కొన్న విధంగా 307 రూపాయలు రావడంలేదని అన్నారు. గత పది సంవత్సరాలుగా కార్మికులకు పనిముట్లు ఇవ్వడం లేదని ఏవిధంగా పని చేసుకోవాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేరళ రాష్ట్రం వలె ఉపాధి హామీ కార్మికులకు రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని సంవత్సరానికి ?200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేట్ కార్పోరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయలు దోచిపెడుతుందని ఉపాధి హామీ కూలీలకు మాత్రం బడ్జెట్ పెంచడం లేదని ఉన్న బడ్జెట్ తగ్గించి కార్మికుల శ్రమదోపి గురి చేస్తుందని అన్నారు ఈ సమస్యల పరిష్కారం కోసం జరగబోయే పోరాటంలో ఈ ప్రాంతంలోని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు. స్టెఫిన్, డేనియల్ ,జనగం రమేష్, నల్లగొండ సరవ్వ, గ్యాజంగి పద్మ. మడికొండ మల్లవ్వ, పోలు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా నిర్వహిస్తున్న గావ్ చలో బస్తీ



పరకాల ఏప్రిల్ 22, క్రాంతిన్యూస్ ): కార్యక్రమంలో భాగంగా పరకాల పట్టణంలోని 21 వార్డులో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది ఈ వార్డులో ఉన్నటువంటి సంఘ ప్రముఖులను మరియు ప్రజలను కలిసి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతోపాటు భారతదేశ అభివృద్ధిలో ప్రథమ పాత్ర పోషిస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కొరకు కృషి చేస్తున్నారు సబ్ కాసా ద్ సబ్కా వికాస్ నినాదంతో భారతదేశాన్ని ప్రజలు ఒకతాటి మీదికి తీసుకొస్తూ 2047 వరకు భారతదేశాన్ని వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు తీసుకుపోతున్నారు ప్రజలకు వివరించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శ ఆర్ పి జయంతి లాల్ మరియు ఈ వార్డ్ ఇంచార్జ్ వెలిశెట్టి శారద అదేవిధంగా మేకల రాజవీరు బూత్ అధ్యక్ష మరాటి నర్సింగరావు మెంతుల సురేష్. సుర రాజయ్య. స్వామి. సీనియర్ నాయకుడు బండి సమ్మయ్య కార్యదర్శులు. కార్యకర్తలు పాల్గొన్నారు

# ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్.



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ లో రెండు కోట్ల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో నిర్మిస్తున్న మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులలో భాగంగా బేస్మెంట్ మరియు పిల్లర్ల నిర్మాణాలు పూర్తయ్యాయని అన్నారు. అంబెడ్కర్ విగ్రహం వెనుకవైపు ఉన్న రోడ్డు దిగువున ఉండడంతో ఫంక్షన్ హాల్ నిర్మాణానికి సంబంధించిన మట్టి కిందకు జారి పడుతుందని కాలనీ వాసులు మా దృష్టికి తీసుకురావడం జరిగిందని ఈ సమస్యను శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ తో మరియు సంబంధిత అధికారులతో మాట్లాడి ముందువైపు నిర్మించిన విధంగానే వెనుకవైపు కూడా ప్రహరీ గోడ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయించి సమస్యను పరిష్కరిస్తామని తెలియచేసారు. కార్యక్రమంలో నాగేష్ గౌడ్, అంజయ్య యాదవ్, యాదగిరి, అగ్రవాసు, శామ్యూల్, రవీందర్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కన్న తండ్రినే... కాలేయముడయ్యాడు

## -కొడుకుపై రోకలిబండతో విచక్షణారహితంగా దాడి చేసి హతమార్చిన తండ్రి



మొగుళ్లపల్లి 22 ఏప్రిల్ క్రాంతిన్యూస్ : కన్న తండ్రినే.. కాలయముడై.. సొంత కొడుకుపై రోకలి బండతో విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేసిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని రేపాకపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కాసం ఓదేలు (38) అనునతన్ని తండ్రి మొండయ్య తన సొంత కొడుకు అని చూడకుండా రోకలి బండతో తల మీద బాది హత్య చేశాడన్నారు. గత రెండు రోజుల క్రితం వేరే వారి పంచాయతీ విషయంలో తండ్రి, కొడుకుల మధ్య తీవ్రవాగ్వాదం చోటుచేసుకుంది. అయితే ఓదెలు సోమవారం తన పెళ్లి రోజు కావడంతో సాయంత్రం తండ్రి కోసం మద్యం తీసుకొని వెళ్లాడు. అంతేకాకుండా ఆ పంచాయతీ వద్ద జరిగిన గొడవకు గాను తండ్రి కాళ్లపై పడి క్షమాపణ కూడా కోరాడు. అయినప్పటికీ కనికరం చూపని తండ్రి మొండయ్య మంగళవారం తెల్లవారుజామున గ్రామస్తులందరూ పనులకు వెళ్లిన సమయంలో నిద్రిస్తున్న ఓదేలు తలపై రోకలి బండతో విచక్షణారహితంగా దాడి చేసి హతమార్చినట్లు స్థానికులు చెబుతున్నారు.

# వాహనాల వేలం



పరకాల (ఏప్రిల్ 22,క్రాంతిన్యూస్ ): ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వివిధ నేరాల పై పట్టుబడిన వాహనాలను జిల్లా ప్రో.& ఎక్సైజ్ అధికారి వరంగల్ రూరల్ గారి ఆదేశను ప్రకారం తేదీ.24.4.2025 (గురువారం) రోజున ఉదయం 11:00 గంటలకు (& ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వేలం వేయబడును .కావున ఆసక్తి కలిగినవారు ప్రో.& ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వాహనం అప్ సెట్ ప్రైస్ పై 50% డిపాజిట్ గా చెల్లించి వేలం లో పాల్గొనవచ్చు ...ఎక్సయిజ్ సిఐ పి. తాతాజీ.

# ఇంటికో మనిషి.! ఊరుకో బండి!.. కెసిఆర్ సభకు రండి! ...

## బిఆర్ఎస్ నాయకులు ఏఎంసి మాజీ డైరెక్టర్ నక్క చిరంజీవి



పరకాల,ఏప్రిల్ 22,క్రాంతిన్యూస్ : 27 తేదీన బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ఇంటికో మనిషి! ఊరుకో బండి!! కేసీఆర్ సభకు రండి!!! అని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నక్క చిరంజీవి పరకాల ప్రాంత కార్మిక కర్షకులకు ప్రజలకు యువత కు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ,, 60 ఏళ్ల తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షల ప్రతిరూపంగా 2001 ఏప్రిల్ లో ఆవిర్భవించిన టిఆర్ఎస్ ఉద్యమంతో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి దిక్సూచిగా నిలిపి తెలంగాణ ప్రజలను ఏకతాటిపై నడిపి ఎన్నో కష్టనష్టాలకు అవమానాలకు అణిచివేతకు వెనకడుగు వేయకుండా ప్రజలను అంటిపెట్టుకొని రాష్ట్ర సాధనకై అలుపెరగని పోరాటం చేసిన ఏకైక నాయకుడు కేసీఆర్.

నాడు స్వరాష్ట్ర సాధనకై జరిగిన ఉద్యమంలో.

ఆ తర్వాత 10 యేండ్ల అధికారంలో, నేడు ప్రతి పక్షంలో ,తెలంగాణ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ప్రజల తరుపున నిలబడ్డది కేసీఆర్ స్థాపించిన టిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా మాత్రమేనన్నారు.

14 ఏండ్ల ఉద్యమ ప్రస్థానం పదేళ్ల పాలన మేలవింపు తెలంగాణ ప్రజల గుండె చప్పుడుగా నిలిచిన టిఆర్ఎస్ పార్టీ ఉద్యమం పిడికిలెత్తి రజతోత్సవ వేడుకలకు సిద్ధమవుతుంది. టిఆర్ఎస్ 25 ఏళ్ల మహాప్రస్థానం సందర్భంగా ఈనెల ఏప్రిల్ 27న మరో అద్భుతం ఆవిష్కృతం కానుంది.

తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది ప్రజా పాలన కాదని రాక్షస పాలనని దాన్ని తిప్పికొట్టేందుకు ప్రజలకు రజతోత్సవ సభ భరోసానిస్తుందని,పరకాల మాజీ శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి పిలుపుమేరకు పరకాల ప్రాంత ప్రజలు యువత మహిళలు కార్మికులు రైతాంగం ప్రతి ఒక్కరు తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకై జరుగుతున్న మహోద్యమంలో భాగస్వాములు కావాలని, నక్కచిరంజీవి పిలుపునిచ్చారు.

# ప్రాథమికోన్నత పాఠశాల పులిగిల్ల వార్షికోత్సవం







పరకాల ,22 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): నడికుడ మండలం పులిగిల్ల గ్రామం లోని ప్రాథమికొన్నత పాఠశాల లో విద్యా సంవత్సరం పూర్తి అయినందున పాఠశాల వార్షికోత్సవం నిర్వహించుకోవడం జరిగింది. ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి కే హనుమంతరావు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల స్వామి హాజరు కావడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి హనుమంతరావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని మెచ్చుకోవడం జరిగింది . గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవాలని సూచించారు. మండలంలోని మంచి ఫలితాలను ఇస్తున్న పులిగిల్ల ప్రాథమికోన్నత పాఠశాల ను అభినందించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణ తో ఉన్నారని విద్యార్థులు ను అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పుల్యాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ పులిగిల్ల గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని సూచించడం జరిగింది. ప్రభుత్వం విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరడం జరిగింది . విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి కి కృషి మేము ఉపాధ్యాయులు చేస్తున్నారని విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలనే ఉద్దేశంతో విద్యార్థులకు, చదువుతోపాటు ఇతర కో కరిక్యులర్ అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలియజేశారు. సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ వార్షిక నివేదిక సమర్పించడం జరిగింది. ఈ నివేదికలో 2024 25 విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులందరూ చేసిన కృషిని, పాఠశాల అభివృద్ధికి తీసుకున్న చర్యలను చదివి వినిపించడం జరిగింది. 2025-26 విద్యా సంవత్సరంలో అమలు చేసే నిర్ణయాలను మరియు పాఠశాల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను వివరించడం జరిగింది. ప్రతి విద్యార్థి అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని ఆశయంతో చదవడం రాయడం మాత్రమే కాకుండా విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీయడానికి కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ,పిల్లలందరికీ నాణ్యతమైన విద్యను అందించడంలో ఎంత కృషి చేసినందున ,పులిగిల్లలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని అందుకు విద్యార్థులు తల్లిదండ్రులు కృషి చేయాలని కోరడం జరిగింది. విద్యార్థులు విద్యా సంవత్సరంలో చదువుకున్న విషయాల పై క్విజ్ ప్రోగ్రాం మరియు డ్రాయింగ్ పోటీ ఏర్పాటు చేసి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు మరియు SA-2 పరీక్షలలో ఎక్కువ మార్కులు పొందిన విద్యార్థులకు బహుమతులు మండల విద్యాధికారి మరియు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల స్వామి AAPC చైర్మన్ పబ్బసరిత చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బడిబాట పోస్టర్ మండల విద్యాధికారి మరియు స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఆవిష్కరణ చేయడం జరిగింది .అనంతరం నిర్వహించిన విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు విద్యార్థుల తల్లిదండ్రులను గ్రామస్తులను ఆకట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు ఉమా, పద్మ, కవిత ,ఆదిలక్ష్మి, ప్రదీప్ ,రాజేష్, నిరోషా అంగన్వాడి టీచర్లు రాజేశ్వరి సూరమ్మ, సారమ్మ మరియు గ్రామస్తులు ,విద్యాభిమానులు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## వేసవిలో బెస్ట్ పానీయం కొబ్బరినీళ్ళు..
## ఆరోగ్య ప్రయోజనాలు ఫుల్లు!

హెల్త్ న్యూస్ ,22 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): వేసవి కాలంలో విపరీతమైన ఎండలకు చిన్న పెద్ద అని వయస్సుతో సంబంధం లేకుండా ఎలాంటివారైనా తట్టుకోలేకపోతుంటారు. ఈ వేసవికి తట్టుకోవడానికి మన శరీరానికి కావలసిన మిటమిన్లు, పోషకాలు కొబ్బరి నీళ్లలో సమృద్ధిగా దొరుతాయి. డీ హైడ్రేషన్ ను నివారించడానికి కొబ్బరి నీళ్లు ఎంతో బాగా దోహదం చేస్తాయి. కొబ్బరి నీళ్లలో యాంటి ఆక్సిడెంట్ లు ఉంటాయి. మరియు రోగ నిరోధక శక్తినీ బలోపేతం చేయడానికి కొబ్బరి నీళ్లు దోహదపడతాయి..



కొబ్బరి నీళ్లను ఈ సమయాల్లో తాగితే మంచి ప్రయోజనం

రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోవడానికి ఉదయాన్నే అంటే పరగడుపున ఒక గ్లాస్ కొబ్బరి నీళ్లు తాగాలి. ఈ విధంగా క్రమం తప్పకుండా తాగితే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అధిక బరువును నియంత్రిస్తుంది. పరగడుపున కొబ్బరి నీళ్ళతో రోజంతా శరీరం యాక్టివ్ గా ఉంటుంది. అలాగే ఉదయం వ్యాయామం చేసిన వెంటనే మీరు కోల్పోయిన శక్తిని తిరిగి పొందడానికి కొబ్బరి నీళ్లు తాగితే ఆరోగ్యంగా ఉంటారు. అలసట తగ్గుతుంది.

రాళ్ళను సైతం కరిగించే శక్తి కొబ్బరినీళ్ళకు ఉంటుంది

శరీరంలో వేడిని తగ్గించడానికి కొబ్బరి నీళ్లు బాగా ఉపయోగపడతాయి . వేసవి కాలంలో ఎన్ని నీళ్లు తాగిన చెమట రూపంలో నీరు వెళ్ళిపోతుంది. ఈ విధంగా జరగడంతో శరీరానికి సరిపడా నీరు అందకపోవడంతో మూత్ర పిండాలలో సమస్యలు ఏర్పడుతాయి. ముఖ్యంగా మూత్ర పిండాలలో రాళు ్ళ వస్తాయి ,అలాగే మూత్ర విసర్జన సమయంలో మంటగా ఉంటుంది. వీటన్నిటికి సరైన పరిష్కార మార్గం కొబ్బరి నీళ్ళు తాడగమే.

ఈ సమస్యల నుండి కొబ్బరి నీళ్ళతో ఉపశమనం

కొబ్బరి నీళ్లు రోజు ఒక లీటర్ కనుక తాగితే మూత్ర విసర్జన సమయంలో సమస్యలు ఉండవు. మూత్ర పిండాలలో రాళ్ళను కొబ్బరి నీళ్ళు కరిగిస్తాయి..రక్త ప్రసరణ సరిగ్గా లేకుంటే శరీరంలో అనేక ఇబ్బందులు వస్తాయి. నరాలు, కండరాల నొప్పులు వస్తాయి. కంటి చూపు సమస్య మొదలౌతుంది. అలాంటి అనేక సమస్యలకు లేత కొబ్బరి నీళ్లు తాగడం వలన ఉపశమనం పొందుతారు.

కొబ్బరి నీళ్ళతో ఆరోగ్యం

కొబ్బరి నీళ్ళు రక్తపోటును నియంత్రిస్తాయి.జీర్ణ క్రియకు దోహదం చేస్తాయి. మలబద్ధకాన్ని నివారిస్తాయి.ఊపిరితిత్తుల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను ఇచ్చే కొబ్బరినీళ్ళు అతిగా తాగటం మంచిది కాదు. ఏదైనా మితంగా తీసుకుంటేనే మంచి ప్రయోజనం ఉంటుంది. .

## నలభై దాటాక నిత్య యవ్వనం
## ఉండాలంటే ఈ పద్ధతులు పాటించండి!

హెల్త్ న్యూస్ ,22 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): నాలుగు పదుల వయస్సు వచ్చేసరికి వయస్సు అయిపోతుంది అనే భావనలో మీలో వస్తుంది. ఆ భావనతోనే మీపట్ల మీరు అశ్రద్ధ చూపిస్తుంటారు. కానీ అసలైన యవ్వనం నలభైలోనే మొదలౌతుంది. ఆహార విషయంలో నియమాలను ఈ వయస్సు నుండే పాటించాలి. అతిగా కాకుండా మితంగా పౌష్టికాహారం తినాలి. అది కూడా సమయానికి తినాలి.

నలభై దాటాక ఇవి చెయ్యాల్సిందే

ఈ వయస్సులో శరీరానికి వ్యాయామం చాలా అవసరం. నాలుగు పదుల వయస్సు అనేది కాలానికి సంఖ్య మాత్రమే అది మీ శరీరానికి కాదు అనే భావన మీలో ఉండాలి. అప్పుడే మీరు మీలో మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకుంటారు. ప్రతి కుటుంబంలో ఈ వయస్సులోనే ఆర్థిక ఇబ్బందులు, పిల్లల జీవితాలు చక్కబెట్టాలి అనే ఆలోచనలు ఇలా అనేకమైన ఆలోచనలు ప్రతి ఒక్కరిలో నలభైఏళ్ళు దాటిన నుండే మొదలౌతాయి.



మీ బాడీ ఫిట్ గా ఉండాలంటే ఇలా చెయ్యండి

మీరు చేసే పని మీద ద్యాస వున్న మీ మెదడు అనేకమైన ఆలోచనలతో సతమతం అవుతూ ఉంటుంది. వీటన్నింటినీటిని వదిలి మీ మనస్సును మీ అధీనంలోకి తెచ్చుకోవడానికి,మీరు ఉత్సాహంగా ఉండడానికి మీకు రోజు మినిమం ఒక గంట కచ్చితంగా వ్యాయామం చేయడం చాలా ముఖ్యం. ఇలా క్రమం తప్పకుండా రోజు వ్యాయామం చేయడం వలన మీరు ఆరోగ్యంగా ఉంటారు. మీ బాడీ కూడా ఫిట్ గా కూడా ఉంటుంది. అప్పుడే మీరు యవ్వనంగా కనిపిస్తారు. యవ్వనంగా కనిపించడానికి అన్నింటికంటే ఇది ముఖ్యం

అనేక మందిలో ప్రతి రోజు వెంటాడుతున్న అతి భయంకరమైన సమస్య నిద్ర లేమి. ఈ సమస్య ఉన్నవారు అనేక రోగాలతో ఇబ్బంది పడతారు. తెలిసి తెలిసి ఇలాంటి సమస్యలను మనమే కొనితెచ్చుకుంటున్నాం. నిద్రలేమి సమస్య ఉన్నవారు అసలే యవ్వనంగా ఉండలేరు. తొందరగా వయస్సు మీద పడిన వారి లాగ కనిపిస్తుంటారు..

ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి

ఆరోగ్య వంతమైన జీవితానికి ప్రతి మనిషికి నిద్ర ఒక వరం లాంటిది. కంటి నిండా నిద్ర పోయేవారికి అంటే కనీసం ఏడు గంటల నుండి ఎనిమిది గంటలు పడుకునేవారికి ఒంట్లో ఏ ఆరోగ్య సమస్యలు ఉన్నా మాయమైపోతాయి. నిద్ర బాగా పోయేవారు అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు. యవ్వనంగా కూడా ఉంటారు. కనుక నిద్ర విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి.

ప్రేమలో పడిన వారు జీవితకాలం యవ్వనంగా ఉంటారు

ప్రేమ అని చెప్పడానికి రెండు అక్షరాలే కానీ ఈప్రేమలోనే జీవితం ఉంటుంది. కష్టం సుఖం ఈ రెండు అక్షరాలలోనే ఉంటుంది. అదే ప్రేమలో తల్లి దండ్రులను ప్రేమించండి,మీ పిల్లలను ప్రేమించండి ,మీ జీవిత భాగస్వామినీ ప్రేమించండి. సాటి మనుషులను ప్రేమించండి. ఆ ప్రేమలోనే సంతోషాన్ని వెతుక్కొండి. ఆ సంతోషమే మీ ఆరోగ్యానికి మంచి మెడిసిన్ లాగ పనిచేస్తుంది.

ప్రేమతో యవ్వనం

అనేక పరిశోధనలో తేలిన విషయం చాలా మంది నిపుణులు చెప్పిన మాటల ప్రకారం ప్రేమగా అన్యోన్యంగా ఉన్న దంపతులు ఎక్కువ కాలం జీవించారు అని, వారు ఎల్లపుడు యవ్వనంగా కనిపించేవారని చెప్తారు. అందుకే కోపాలు, చిరాకులు పక్కన బెట్టి ప్రేమమయ జీవనాన్ని గడిపితే యవ్వనంగా, ఉత్సాహంగా ఉంటారు.

ప్రతి మనిషిలో కాస్త కళ పోషణ ఉండాలి

మనుషుల్లో బొత్తిగా కళా పోషణ తగ్గిపోతుంది. ఒకప్పుడు కళలకు ఇచ్చిన ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. మనిషి సంతోషంగా జీవించాలంటే కళల పట్ల, తమకు ఉన్న అభిరుచుల పట్ల ఆసక్తితో వాటికి కూడా సమయం కేటాయించాలి, ఇవి మనకు కావాల్సిన మానసిక ఉల్లాసాన్ని ఇచ్చి మనలను ప్రశాంతంగా జీవించేలా చేస్తాయి. కనుక నిత్య యవ్వనం ఉండాలంటే పైన పేర్కొన్నవి పాటించి చూడండి.

## అల్లం రసం, తేనె సమపాళ్ళలో కలుపుకొని సేవిస్తే?

హెల్త్ న్యూస్ ,22 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): జీర్ణ మండలం సక్రమంగా పనిచేయడానికి అల్లం ఎంతగానో దోహదపడుతుంది. అందుకనే రకరకాల కూరలు వండేటప్పుడు అందులో అల్లం చేర్చి వాడతాం. అట్లే రకరకాల పిండి వంటల్లో అల్లం చేర్చి చేయడం వల్ల అజీర్ణం బాధ లేకుండా హాయిగా ఉంటుంది.

అల్లం చేర్చిన మజ్జిగ తక్షణ శక్తినీ, ఉత్సాహాన్ని ఇస్తుంది. మినుముకీ అల్లానికీ జోడీ. తేలికగా జీర్ణం కాని మినుముల పిండి వంట గారెలోని, జీర్ణ రసాలు ఊరించే అల్లం పచ్చడితో తినడం వలన అజీర్ణం బాధ ఉండదు. కడుపులో వాయువు చేరి బాధించదు.




శరీరంలోని అగ్ని (జఠరాగ్ని) సక్రమంగా పని చేస్తుంటే, శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. అగ్ని మందగించినా, విషమించినా శరీరానికి అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. అగ్నిని సక్రమంగా పని చేయించే ద్రవ్యాలలో అల్లం ఒకటి. ప్రతిరోజు ఉదయాన్నే చిన్నచిన్న అల్లం ముక్కలు 4 లేక 5 సైంధవ లవణంతో కలిసి, నమిలి తినడం ఆరోగ్యకరం. జలుబు, గొంతు నొప్పి ఉన్నప్పుడు అల్లరసం, తేనె సమపాళ్ళలో కలుపుకొని సేవిస్తే ఉపశమనం కలుగుతుంది.

కడుపు ఉబ్బరంగా ఉన్నప్పుడు 20.మి.లీ. అల్లం రసం 20 మి.లీ తేనె కలిపి ఒకేసారి తీసుకున్నట్లయితే సుఖ విరోచనం అయ్యి, కడుపులోని వాయువులు కూడా బయటికి పోయి, నొప్పి తగ్గుతుంది. అల్లం రసం తీసుకోవడం వలన మూత్రం సాఫీగా అవుతుంది. ఆకలి మందగించినపుడు అజీర్ణం, కడుపు నొప్పి, కడుపు ఉబ్బరం, వికారం, నోటిలో రుచి తెలియకపోవడం –ఇలా జీర్ణ మండలానికి సంబంధించిన ఎటువంటి లక్షణాలకైనా అల్లం ఒక దివ్యౌషధం.

## సాంబారులో వున్న పోషకాలు ఏమిటి?

హెల్త్ న్యూస్ ,22 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): సాంబార్. దక్షిణాది ప్రజలకు ఈ సాంబార్ అంటే ఎంతో ఇష్టం. ఐతే ఇందులో వుండే విటమిన్లు, పోషకాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి.సాంబార్ అనేది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న కూర.సాంబారులో చాలా ప్రోటీన్ ఉంటుంది.సాంబారులో ఉండే కూరగాయలు, ధాన్యాలు శరీరానికి అనేక ప్రయోజనాలను కలిగి ఉంటాయి.సాంబార్ అనేది ఫైబర్ అధికంగా ఉండే కూర. సాంబారు కోసం ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే కూరగాయలను ఉపయోగించండి.సాంబారులో మునగకాయ, వంకాయ, క్యారెట్, బెండకాయ, గుమ్మడికాయ ఖచ్చితంగా వాడాలి.ఫైబర్ అధికంగా ఉండే సాంబార్ గుండె ఆరోగ్యానికి మంచిది.సాంబార్‌లో ఇనుము, జింక్ మరియు మెగ్నీషియం వంటి ఖనిజాలు కూడా ఉన్నాయి.సాంబారు కోసం ఉపయోగించే కూరగాయలలో విటమిన్లు పుష్కలంగా ఉంటాయి.







# ఐపీఎల్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ కలకలం..

## రాజస్థాన్ రాయల్స్‌పై ఆరోపణలు

స్పోర్ట్స్ న్యూస్ ,22 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): ఐపీఎల్ 2025లో మ్యాచ్ ఫిక్సింగ్ అంశం కలకలం రేపుతుంది. ఏప్రిల్ 19న రాజస్తాన్ రాయల్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరిగిన మ్యాచ్ ఫిక్స్ అయ్యిందని ఆరోపణలు వస్తున్నాయి. ఆ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఫిక్సింగ్‌కు పాల్పడిందని రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ తాత్కాలిక కమిటీ కన్వీనర్ జైదీప్ బిహానీ ఆరోపించాడు. సులువుగా గెలవాల్సిన మ్యాచ్‌లో రాయల్స్ అనూహ్యంగా ఓటమిపాలైందని ఆయన అన్నాడు.



ఈ మ్యాచ్‌పై విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశాడు. ఈ సీజన్ ప్రారంభానికి ముందు నుంచి రాయల్స్ కదలికలపై అనుమానాలు ఉన్నాయని తెలిపాడు. అంతకుముందు రాజస్థాన్-ఢిల్లీ మ్యాచ్‌పై కూడా అనుమానాలు వ్యక్తం చేశాడు. ఆ మ్యాచ్‌లో కూడా రాయల్స్ గెలిచి ఉండాల్సిందని అన్నాడు. రాయల్స్ యాజమాన్యం రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్‌ను పూర్తి పక్కకు పెట్టడం మరిన్ని అనుమానాలకు తావిస్తుందని తెలిపాడు.

2013 సీజన్‌లో రాయల్స్ ఆటగాళ్లు స్పాట్ ఫిక్సింగ్‌కు పాల్పడిన విషయాన్ని ప్రస్తావించారు. సహ యజమాని రాజ్ కుంద్రా బెట్టింగ్‌కు పాల్పడటంతో 2016, 2017 సీజన్లలో రాయల్స్‌పై నిషేధం విధించారన్న విషయాన్ని గుర్తు చేశాడు. అప్పట్లో రాయల్స్‌తో పాటు చెన్నై సూపర్ కింగ్స్‌పై రెండు సీజన్ల నిషేధం విధించారు

జైదీప్ ఆరోపణలు ఎలా ఉన్నా, ఏప్రిల్ 19న జరిగిన రాజస్తాన్ రాయల్స్, లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్‌పై సగటు క్రికెట్ అభిమానికి కూడా చాలా అనుమానాలు ఉన్నాయి. సులువగా గెలవాల్సిన ఆ మ్యాచ్‌లో రాయల్స్ ఓడిపోవడాన్ని చాలా మంది ఫ్యాన్స్ నమ్మలేకపోతున్నారు. ఆ మ్యాచ్‌లో రాయల్స్ గెలుపుకు చివరి ఓవర్‌లో కేవలం 9 పరుగులే అవసరమయ్యాయి. చేతిలో వికెట్లు కూడా ఉన్నాయి. క్రీజ్‌లో విధ్వంసకర ఆటగాళ్లు ధృవ్ జురెల్, హెట్‌మైర్ ఉన్నారు. అయినా రాయల్స్ చివరి ఓవర్‌లో 6 పరుగులకే పరిమితమై ఓటమిపాలైంది. తీవ్ర ఉత్కంఠ నడుమ చివరి ఓవర్‌ను ఆవేశ్ ఖాన్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. మూడో బంతికి డేంజరెస్ హెట్‌మైర్‌ను ఔట్ చేసి లక్నోకు గెలుపుపై ఆశలు రేకెత్తించాడు.

ఇక్కడ ఆవేశ్ ప్రతిభను ముమ్మాటికి ప్రశంసించాల్సిందే. 18వ ఓవర్‌లోనూ అతడు అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అప్పటికే క్రీజ్‌లో పాతుకుపోయిన యశస్వి జైస్వాల్, రియాన్ పరాగ్‌ను ఔట్ చేశాడు. జనాలు ఆవేశ్ టాలెంట్‌ను ప్రశంశిస్తూనే, ఎక్కడో ఏదో తేడా కొడుతుందని అనుకుంటున్నారు.

# జస్ప్రీత్ బుమ్రాకు అరుదైన గౌరవం..

## దిగ్గజాల సరసన చోటు

స్పోర్ట్స్ న్యూస్ ,22 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): టీమిండియా పేసు గుర్రం జస్ప్రీత్ బుమ్రాకు అరుదైన గౌరవం దక్కింది. 2024 సంవత్సరానికి గానూ విజ్డెన్ మెన్స్ లీడింగ్ క్రికెటర్ ఆఫ్ ద వరల్డ్ అవార్డుకు ఎంపికయ్యాడు. గతేడాది ఫార్మాట్లకతీతంగా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చినందుకు గానూ బుమ్రాకు ఈ గౌరవం దక్కింది.



2024లో బుమ్రా మూడు ఫార్మాట్లలో 86 వికెట్లు (21 మ్యాచ్‌ల్లో 13 సగటున) తీసి లీడింగ్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. గతేడాది బుమ్రా టెస్ట్‌ల్లో విశేషంగా రాణించి అత్యధిక టెస్ట్ వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఫలితంగా అతను ఐసీసీ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్, ఐసీసీ టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్, బీసీసీఐ మెన్స్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డులు గెలుచుకున్నాడు. గతేడాది టీ20 వరల్డ్‌కప్‌లో అద్భుతంగా రాణించిన బుమ్రా భారత్‌కు టైటిల్‌ను అందించడంలో ప్రధానపాత్ర పోషించాడు. ఈ మెగా టోర్నీలో బుమ్రా ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్ అవార్డుతో పాటు రెండు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డులు గెలుచుకున్నాడు.

**దిగ్గజాల సరసన చోటు**

తాజాగా విజ్డెన్ మెన్స్ లీడింగ్ క్రికెటర్ ఆఫ్ ద వరల్డ్ అవార్డు గెలవడంతో బుమ్రా భారత దిగ్గజ క్రికెటర్ల సరసన చేరాడు. గతంలో విరాట్ కోహ్లి, వీరేంద్ర సెహ్వాగ్, సచిన్ టెండూల్కర్ మాత్రమే ఈ అవార్డును గెలుచుకున్నారు. వీరిలో కోహ్లి అత్యధికంగా 3 సార్లు ఈ అవార్డును గెలువగా.. సెహ్వాగ్ 2, సచిన్ ఓసారి ఈ అవార్డును దక్కించుకున్నారు.

విజ్డెన్ వుమెన్స్ లీడింగ్ క్రికెటర్ ఆఫ్ ద వరల్డ్ అవార్డు విషయానికొస్తే.. 2024 సంవత్సరానికి గానూ ఈ అవార్డును భారత స్టార్ బ్యాటర్ స్మృతి మంధన దక్కించకుంది. మంధన గతేడాది మూడు ఫార్మాట్లలో విశేషంగా రాణించి, రికార్డు స్థాయిలో 1659 పరుగులు చేసింది. మహిళల క్రికెట్‌లో ఓ క్యాలెండర్ ఇయర్‌లో ఇన్ని పరుగులు ఎవరూ చేయలేదు. గతేడాది మంధన నాలుగు వన్డే శతకాలు, ఓ టెస్ట్ సెంచరీ సాధించింది.

**పూరన్‌కు లీడింగ్ టీ20 ప్లేయర్ అవార్డు**

పొట్టి క్రికెట్‌లో విశేషంగా రాణిస్తున్న విండీస్ ఆటగాడు నికోలస్ పూరన్‌కు విజ్డెన్ మెన్స్ లీడింగ్ టీ20 ప్లేయర్ ఆఫ్ ద వరల్డ్ అవార్డు లభించింది. పూరన్ గతేడాది పొట్టి ఫార్మాట్‌లో 21 మ్యాచ్‌లు ఆడి 142.22 స్ట్రయిక్‌రేట్‌తో 464 పరుగులు చేశాడు.

# భారత బాక్సర్ల జోరు



స్పోర్ట్స్ న్యూస్ ,22 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): : ఏషియన్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్ల జోరు దిగ్విజయంగా కొనసాగుతున్నది. పోటీలకు రెండో రోజైన సోమవారం జరిగిన వేర్వేరు బౌట్లలో తికమ్‌సింగ్ ఉధమ్‌సింగ్ రాహుల్ గరియా ముందంజ వేశారు. ఆది నుంచే పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన 52కిలోల విభాగంలో తికమ్‌సింగ్.. అలీ అల్మెస్మారీ(యూఈఏ)పై అలవోక విజయం సాధించాడు. మిగతా బౌట్లలో ఉధమ్‌సింగ్..మహమ్మద్ పార్సా(ఇరాన్)పై, రాహుల్.. లీషౌ జున్(చైనీస్ తైపీ)పై విజయాలు సాధించారు.

# నిత్యకు స్వర్ణం



స్పోర్ట్స్ న్యూస్ ,22 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ): 28వ జాతీయ ఫెడరేషన్ సీనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ అథ్లెట్ నిత్య గాదె పసిడి పతకంతో మెరిసింది. సోమవారం జరిగిన మహిళల 100మీటర్ల రేసును నిత్య 11.50 సెకన్ల టైమింగ్‌తో పూర్తి చేసి అగ్రస్థానంలో నిలిచింది. ట్రాక్‌పై చిరుతను తలపించిన నిత్య..ప్రత్యర్థులకు దీటైన పోటీనిస్తూ స్వర్ణం ఖాతాలో వేసుకుంది. ఇటీవల కాలంలో నిలకడగా రాణిస్తూ వస్తున్న ఈ యువ అథ్లెట్ జాతీయ స్థాయిలో పతకాలు కొల్లగొడుతున్నది

# శ్రేయాస్ అయ్యర్‌పై ట్రోల్స్.. కౌంటర్ ఇచ్చిన శ్రేష్టా అయ్యర్

స్పోర్ట్స్ న్యూస్ ,22 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ పై ఆన్‌లైన్ ట్రోల్స్ ఎక్కువయ్యాయి. ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ ఓడిపోయింది. ఆ మ్యాచ్‌లో శ్రేయాస్ పెద్దగా పర్ఫార్మ్ చేయలేదు. దీంతో అతన్ని సోషల్ మీడియాలో టార్గెట్ చేశారు. కోహ్లీ ఫ్యాన్స్ శ్రేయాస్‌పై కామెంట్స్ చేశారు. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీఐ పంజాబ్ నెగ్గింది, కానీ ఏప్రిల్ 20వ తేదీన జరిగిన మ్యాచ్‌లో మాత్రం అయ్యర్ జట్టు ఓటమి పాలైంది.



శ్రేయాస్‌ను టార్గెట్ చేయడాన్ని అతని సోదర శ్రేష్టా అయ్యర్ తప్పుపట్టారు. ఆమె తన ఇన్‌స్టా స్టోరీలో రియాక్ట్ అయ్యారు. కుటుంబాన్ని నిందించడం నిరుత్సాహపరుస్తుందని ఆమె పేర్కొన్నారు. స్టేడియంలో ఉన్నా.. దూరంగా ఉన్నా.. తమ మద్దతు జట్టుకు ఉంటుందన్నారు. తనపై వేలి ఎత్తి చూపడం అంటే అది మీ మైండ్‌సెట్‌ను ప్రజెంట్ చేస్తుందన్నారు. లెక్కలేనన్ని మ్యాచ్‌లను ప్రత్యక్షంగా చూశానని, ఎన్నో మ్యాచుల్లో జట్టు విజయం సాధించిందని, కనబడకుండా ట్రోలింగ్ చేయడం అంటే వాస్తవాలను గ్రహించలేకపోవడమే అని శ్రేష్టా తన ఇన్‌స్టా స్టోరీలో చెప్పింది.

# సిమ్రన్‌ప్రీత్‌కు రజతం




స్పోర్ట్స్ న్యూస్ ,22 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): ప్రతిష్ఠాత్మక ఐఎస్ఎస్ఎఫ్ షూటింగ్ ప్రపంచకప్‌లో భారత యువ షూటర్ సిమ్రన్‌ప్రీత్ కౌర్ రజత పతకంతో మెరిసింది. సోమవారం జరిగిన మహిళల 25 మీటర్ల పిస్టల్ ఫైనల్లో సిమ్రన్‌ప్రీత్ కౌర్ 33 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. సున్ యుజి (34, చైనా), యావో జియాన్‌జున్ (29, చైనా) వరుసగా స్వర్ణ, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు.ఇదే విభాగంలో పోటీపడ్డ మను భాకర్ (22), ఇషాసింగ్ (17) వరుసగా నాలుగు, ఆరు స్థానాల్లో నిలిచి నిరాశపరిచారు. మరోవైపు 10మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్‌ఈవెంట్‌లో రుద్రాంక్ష్, ఆర్య జోడీ రజతం ఖాతాలో వేసుకుంది. హెూరాహెూరీగా సాగిన ఫైనల్లో భారత ద్వయం 11-17తో నార్వే జోడీ చేతిలో ఓటమిపాలైంది.

# కొత్త లుక్ కుదిరిందా?

ప్రతి సినిమాకీ ఓ కొత్త లుక్‌తో ప్రేక్షకుల్ని ఆశ్చర్యపరిచే ప్రయత్నం చేస్తుంటారు కథానాయకుడు అల్లు అర్జున్ . గత ఐదేళ్లుగా 'పుష్ప' చిత్రాల కోసం గుబురు గడ్డం, పొడవాటి జుట్టుతో మాస్ లుక్‌లో ఉండిపోయిన ఆయన ఇప్పుడు దర్శకుడు అట్లీ సినిమా కోసం మరో కొత్త లుక్‌లోకి మారనున్నారు. వీళ్లిద్దరి కలయికలో రూపొందనున్న ఈ బహుభాషా చిత్రాన్ని సన్‌పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర పూర్వ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతుండగా.. తాజాగా ముంబయిలోని మెహబూబ్ స్టూడియోలో బన్నీపై లుక్ టెస్ట్‌తో పాటు కాన్సెప్ట్ ఫొటోషూట్ చేసినట్లు సమాచారం. ఈ సినిమాలో అల్లు అర్జున్ భిన్న గెటప్పుల్లో కనువిందు చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే.



దీనికి తగ్గట్లుగానే ఈ కాన్సెప్ట్ ఫొటో షూట్‌లో అల్లు అర్జున్ పలు లుక్స్‌ను ప్రయత్నించినట్లు సమాచారం. దీంట్లో రగ్గడ్, స్లీక్, ఫ్యూచరిస్టిక్, ఔటర్ స్పేస్.. ఇలా పలు లుక్కులను పరీక్షించినట్లు తెలిసింది. త్వరలోనే వీటిలో నుంచి రెండు లుక్స్ ఫైనల్ చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. సమాంతర ప్రపంచం, పునర్జన్మల కాన్సెప్ట్‌తో ముడిపడి ఉండే సైన్స్‌ఫిక్షన్ సినిమాగా ఇది ముస్తాబు కానున్నట్లు ప్రచారం వినిపిస్తోంది. దీనికోసం చిత్రబృందం ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టించే పనిలో ఉంది. ఇందుకోసం హాలీవుడ్‌కు చెందిన ఓ ప్రముఖ వీఎఫ్ఎక్స్ సంస్థ రంగంలోకి దిగింది. అంతర్జాతీయ ప్రమాణాలతో భారీ బడ్జెట్‌తో నిర్మితం కానున్న ఈ సినిమా ఈ ద్వితీయార్ధంలోనే చిత్రీకరణ ప్రారంభించుకోనుంది.

# ప్రకృతికి దగ్గర చేసే అలవాటు ఇది



అవార్డుల కన్నా ప్రేక్షకుల ప్రేమను గెలుచుకోవడమే తనకు ముఖ్యమంటోంది నటి సాయిపల్లవి . థియేటర్లలో కూర్చున్న ప్రేక్షకులు తన పాత్రల భావోద్వేగాలతో కనెక్ట్ కావడాన్ని అసలైన విజయంగా భావిస్తానని తెలిపింది. ఒకవేళ ఆ తర్వాత ఆ పాత్రలకు అవార్డులు దక్కాయంటే అదంతా బోనస్‌గానే అనుకుంటానని చెబుతోంది. "నేనెప్పుడూ నా పాత్రను ఎంచుకునేటప్పుడు కథలో లోతెంత ఉంది.. నా పాత్రలో బలమైన భావోద్వేగం ఉందా? లేదా? అన్నది చూసుకుంటా. నా పాత్రల ద్వారా ప్రేక్షకులకు నిజాయతీ గల కథల్ని చెప్పాలని నిత్యం తపన పడుతుంటా. నేను అనుకున్నట్లుగా ఆ పాత్రల తాలూకూ భావోద్వేగాలతో ప్రేక్షకులు కనెక్ట్ అయ్యారంటే అదే గొప్ప విజయంగా భావిస్తా. అందుకే నేనెప్పుడూ అవార్డుల కన్నా ప్రేక్షకుల ప్రేమను గెలుచుకోవడానికే తొలి ప్రాధాన్యమిస్తుంటా" అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం తాను బీకీపింగ్ (తేనెటీగల పెంపకం) పట్ల ఆసక్తి పెంచుకున్నాని, ఈ కొత్త హాబీ తనకు ప్రకృతితో మరింత కనెక్ట్ అయ్యే అవకాశాన్ని ఇస్తోందని తెలిపింది. ఇక 'రామాయణ' చిత్రంతో హిందీలోకి అడుగు పెట్టనున్నందుకు ఉత్సాహంగా ఉందని.. సీత పాత్రలో నటించడం గౌరవంగా ఉందని చెప్పింది సాయిపల్లవి.

# ఖతార్‌లో లగ్జరీ బంగ్ల కొన్న సైఫ్ అలీఖాన్.!



బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ తాజాగా ఓ లగ్జరీ ఇల్లును కొనుగోలు చేశాడు. అరబ్ దేశమైన ఖతార్‌లో తన కొత్త బంగ్లాను కోనుగోలు చేశాడు. దేశ రాజధాని అయిన దోహాలోని ది సెయింట్ రెజిస్ మార్సా అరేబియా ఐలాండ్‌లోని ది పెరల్‌లో ఒక విలాసవంతమైన లగ్జరీ ఇల్లును కొనుగోలు చేశారు. ముంబైలోని తన నివాసంలో కత్తితో దాడి జరిగిన కొన్ని నెలల తర్వాత ఈ కొనుగోలు జరిగింది. ఈ లగ్జరీ అపార్ట్‌మెంట్ గురించి ఇటీవల సైఫ్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఖతార్ చాలా సురక్షితమైన ప్రదేశమని, అక్కడ ఉండటం చాలా మంచి అనుభూతినిస్తుందని సైఫ్ తెలిపాడు. "ఒక హాలిడే హోమ్ లేదా సెకండ్ హోమ్ గురించి ఆలోచించినప్పుడు, నేను కొన్ని విషయాల గురించి ఆలోచిస్తాను. అందులో ఒకటి మనం ఉండేది చాలా దూరం ఉండకుడదు అలాగే సులభంగా చేరుకోనేలా ఉండాలని తెలిపాడు.

తన కొత్త ఇంటిని "ఇంటికి దూరంగా ఉన్న ఇల్లు" అని అభివర్ణించిన సైఫ్, పని నిమిత్తం అక్కడికి వెళ్లినప్పుడు ఆ స్థలానికి మరింత కనెక్ట్ అయ్యానని చెప్పాడు. ఆస్తి యొక్క గోప్యత మరియు విలాసం కలయిక అతనికి బాగా నచ్చిందని ఆయన పేర్కొన్నాడు. తన భార్య కరీనా కపూర్ ఖాన్ మరియు వారి కుమారులు తైమూర్ మరియు జెహంగీర్‌లను కూడా త్వరలో అక్కడికి తీసుకురావాలని ఆయన ఎదురు చూస్తున్నట్లు తెలిపాడు.

సినిమాల విషయానికి వస్తే.. సైఫ్ అలీ ఖాన్ ప్రస్తుతం తన తదుపరి చిత్రం "జ్యూయెల్ థీఫ్: ది హీస్ట్ బిగిన్స్" విడుదలకు సిద్ధమవుతున్నాడు. ఇది ఏప్రిల్ 25న నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది.

# రంగుల పండగకు మర్దానీ 3



మహిళల అక్రమ రవాణా.. కిడ్నాప్ లాంటి అంశాలతో రూపొంది మంచి హిట్ బొమ్మ అనిపించుకున్నాయి 'మర్దానీ' చిత్రాలు. ప్రముఖ నిర్మాణ సంస్థ యశ్ రాజ్‌ఫిల్మ్స్ నిర్మించిన ఈ సినిమాలు ఇప్పటికే రెండు భాగాలుగా విడుదలై ప్రేక్షకుల్ని మెప్పించాయి. తాజాగా ఈ ఫ్రాంచైజీలో 'మర్దానీ 3' రాబోతున్న సంగతి తెలిసిందే. బాలీవుడ్ సీనియర్ కథానాయిక రాణీ ముఖర్జీ ప్రధాన పాత్రలో అభిరాజ్ మినావాల దీన్ని తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటున్న ఈ సినిమా విడుదల తేదీని ప్రకటిస్తూ.. సామాజిక మాధ్యమాల వేదికగా ఫస్ట్‌లుక్‌ను పంచుకుంది చిత్రబృందం. "మర్దానీ 3' కౌంట్‌డౌన్ ప్రారంభమవుతోంది. హెూలీ సందర్భంగా వచ్చే ఏడాది ఫిబ్రవరి 27న చెడుతో పోరాటం చేయడానికి శివానీ శివాజీ రాయ్ మీ ముందుకు రాబోతుంద"ని వ్యాఖ్యల్ని జోడించింది. ఇందులో మరోసారి పోలీసు అధికారిణి శివానీ రాయ్ పాత్రలో కనిపిస్తూ.. చేతిలో గన్‌తో సినిమాపై అంచనాలను పెంచుతుంది రాణీ ముఖర్జీ.

# మోహన్‌లాల్ 'తుడరుమ్' తెలుగు ట్రైలర్ రిలీజ్




ఒకవైపు ఎల్2 ఎంపురాన్ సినిమాతో విజయం అందుకున్నాడు మలయాళ స్టార్ మోహన్ లాల్. పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. బ్లాక్ బస్టర్ చిత్రం లుసిఫర్ సినిమాకి ఈ చిత్రం పార్ట్ 2గా వచ్చింది. మంజు వారియర్ , టోవినో థామస్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు వచ్చి దాదాపు రూ. 250 కోట్లకు పైగా వసుళ్లను రాబట్టింది.

అయితే ఈ సినిమా అనంతరం మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు లల్లెట్టన్. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తుడరుమ్' . ఈ సినిమాకు మలయాళ పాపులర్ డైరెక్టర్, ఆపరేషన్ జీవా ఫేం తరుణ్ మూర్తి దర్శకత్వం వహిస్తుండగా.. రెజపుత్ర విజువల్ మీడియా సమర్పణలో ఎమ్ రెంజిత్ నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో సీనియర్ నటి శోభన కథానాయికగా నటిస్తుంది. ఇప్పటివరకు మోహన్ లాల్, శోభన కాంబోలో 55 సినిమాలు రాగా.. ఇది 56వ చిత్రంగా రాబోతుంది. మోహన్‌లాల్‌తో చివరిగా 1987లో నటించిన శోభన దాదాపు 38 ఏండ్ల తర్వాత మళ్లీ కలిసి నటిస్తుంది. ఈ చిత్రం మలయాళంతో పాటు తెలుగులో ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం.

# ఓటీటీలోకి 'మ్యాడ్ స్క్వేర్'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?



టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నాగవంశీ నిర్మాణంలో వచ్చిన సూపర్ హిట్ చిత్రం మ్యాడ్ స్క్వేర్ . మ్యాడ్ సినిమాకు సీక్వెల్‌గా ఈ చిత్రం రాగా.. మొదటి పార్ట్‌లో నటించిన జూనియర్ ఎన్టీఆర్ బావమరిది నార్నె నితిన్, సంతోష్ శోభన్ సోదరుడు సంగీత్ శోభన్‌తో పాటు తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటించారు. ఈ సినిమాకు కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించగా.. నాగవంశీ నిర్మించాడు. ఏప్రిల్ 01న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌ను అందకుంది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక 'నెట్‌ఫ్లిక్స్' లో ఈ నెల 25 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, హిందీలో ఈ చిత్రం సందడి చేయనుంది.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com